teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 126 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 31 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5


Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఆర్టీసీ బస్సుల్లో రూ.10 కాయిన్ తీసుకోవాలని ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆర్టీసీ బస్సుల్లో రూ.10 కాయిన్ తీసుకోవాలని ఆదేశించింది. గత కొంతకాలంగా రాష్ట్రంలో రూ.10 కాయిన్స్ కనిపించడం లేదు. ఒక్క ఆర్టీసీలోనే కాకుండా బయట ఎక్కడా వాటిని నగదు లావాదేవీలోకి తీసుకోవడం లేదు. ఆర్బీఐ మాత్రం ఆ కాయిన్స్‌ను బ్యాన్ చేయలేదని చెల్లుబాటులోనే

మిగతా 2 లో




# రూటు మార్చిన సబ్ రిజిస్ట్రార్లు

### చేతులు తడపందే పని అయ్యేదికాదు.. కానీ ఇప్పుడు..!

### అమ్యామ్యాల జోలినై.. ఊపిరి పీల్చుకుంటున్న జనం..తీన్మార్ న్యూస్ ప్రత్యేకం


చేతులు తడపందే ఇక్కడ ఏ పని కాదు అన్న రీతిన ఉండేది. ప్రతి పనికి ఓ రేటును నిర్ణయించి అధికారులు నిలువుదోపిడీ చేసేదని, దాంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తున్నామంటే సంచిలో పైసలు పెట్టుకొని పోవాలన్న చందంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలు దర్శనమిచ్చేదని ప్రజలు ఈసడించుకునేవారు. లే అవుట్ ఐనా నాన్ లేఔట్ ఐనా లంచాలు ఇవ్వనిదే పని కాదు అన్నట్టుగా అధికారుల వ్యవహారం కొనసాగేదన్న విమర్శలు వినిపించేది. కానీ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉండటంతో కార్యాలయాన్ని వచ్చేవారు ఊపిరి పీల్చుకుంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు.

హన్మకొండ జిల్లా బ్యూరో, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఉమ్మడి జిల్లాకు ఖమ్మం జిల్లాకు చెందిన సబ్ రిజిస్ట్రార్లు బదిలీపై వచ్చారు. ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లు కార్యాలయానికి వచ్చే వారి వద్ద నుండి లంచాలు తీసుకోవాలంటే హడలిపోయే పరిస్థితులు చోటుచేసుకున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ స్థితిలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రజలు జిల్లాలో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ ల తీరుపట్ల విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏంటి ఇంత తేడా గతంతో

మిగతా 2 లో

## వాయుగుండంగా మారనున్న బంగాళాఖాతం అల్పపీడనం

### వచ్చే 4 రోజులు వర్షాలుంటాయని హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండం బలపడే అవకాశముందన్నారు వాతావరణ శాఖ అధికారులు. వచ్చే 4 రోజులు తెలంగాణ వర్షాలుంటాయని చెప్పారు. శనివారం, ఆదివారాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ హైదరాబాద్ శాఖ అంచనా వేసింది. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఆదివారం అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తరఈశాన్య జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందన్నారు. శనివారం (ఆగస్టు 31) 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మరో 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఇక శుక్రవారం

మిగతా 2 లో



## క్షమాపణలు చెప్పిన మోదీ

### శివాజీ విగ్రహం కూలిపోవడంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిపోవడంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. శిరస్సు వంచి క్షమాపణలు చెప్పారు. మహారాష్ట్రలో రూ.76వేల కోట్లతో నిర్మించనున్న వాడ్‌వాన్ పోర్ట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఛత్రపతి

మిగతా 2 లో

## హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మిగతా 2 లో



## టీజీపీఎస్సీకి, ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ

### రిజర్వేషన్ల అమలు విధానంపై వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గ్రూప్ 1 పోస్టుల భర్తీ వ్యవహారంలో రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు టీజీపీఎస్సీకి, ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వేషన్ల అమలు చేస్తున్న విధానంపై వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను

మిగతా 2 లో

## మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### సోనియా గాంధీ చేతుల మీదుగా ప్రారంబిస్తాం : మంత్రి ఉత్తమ్



ములుగు, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): 2026 మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి, సోనియా గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం వచ్చారు. గుట్టల గంగారం వద్ద గల జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను

మిగతా 2 లో



## హెల్త్ సిటీ, టిమ్స్ హాస్పిటళ్ల వ్యయాన్ని పెంచడంపై ఎంక్వైరీ

### హెల్త్ సిటికి 56, టిమ్స్‌ల 33 శాతం పెంచిన గత సర్కార్

### ఆర్అండ్‌బీ అధికారులపై సీఎం రేవంత్ ఆగ్రహం

### ఎంక్వైరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఆదేశం

వరంగల్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ హాస్పిటళ్ల నిర్మాణ వ్యయాన్ని భారీగా పెంచడంపై సీఎం రేవంత్ రెడ్డి ఎంక్వైరీకి ఆదేశించారు. అంచనా వ్యయాల పెంపునకు సంబంధించిన ఫైల్స్ ఏవీ లేకపోవడం, మౌఖిక ఆదేశాల మీదనే అంచనా వ్యయాన్ని అడ్డగోలుగా పెంచడంపై ఫైర్ అయ్యారు. సరైన కారణాలు, పేపర్ వర్క్ లేకుండా ఎట్లా పెంచుతారని హాస్పిటళ్ల నిర్మాణ బాధ్యతలు చూస్తున్న ఆర్ అండ్ బీ అధికారులను సీఎం నిలదీశారు. ఈ మొత్తం వ్యవహారంపై

మిగతా 2 లో



## ఓయు భూముల పరిరక్షణకు సర్కారు చర్యలు

### వర్సిటీకి జియో ఫెన్సింగ్ చేయించాలని నిర్ణయం

### ఆక్రమణలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ భూముల పరిరక్షణకు రాష్ట్ర సర్కారు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా వర్సిటీకి జియో

మిగతా 2 లో



## వాయిదా పడ్డ మిలద్-వున్-నబి ఉత్సవాలు

### సెప్టెంబర్ 16కు బదులుగా 19న జరుగనున్న ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో మిలద్-వున్-నబి ఉత్సవాలు వాయిదా పడ్డాయి. సెప్టెంబర్ 16వ తేదీకి బదులుగా అదే నెల 19వ తేదీన జరుగనున్నాయి. ఈ మేరకు మిలద్ వేడుకల

మిగతా 2 లో

## ఏఐసీసీ చీఫ్ ఖర్గేకి కేటీఆర్ రిక్వెస్ట్

### ఇంటిని కూల్చివేసి నిరాశ్రయులుగా చేయడం అన్యాయం

### తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వండి



.. వివరాలు 2లో



## యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

### టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట బోర్డుకు ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనులకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని

మిగతా 2 లో

# రూటు మార్చిన సబ్ రిజిస్ట్రార్లు




**మొదటి పేజీ తరువాయి**

పోలిస్తే ఇప్పుడు చూస్తున్నది నిజమేనా అన్న అనుమానాల్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది కొంతకాలమేనా ఎప్పటికీ ఉంటుందా అన్న చర్చోప చర్చలు జిల్లాలో విస్తృతంగా వినిపిస్తున్నాయి. జూలై మాసంలో వరంగల్ జిల్లాలో పని చేసినా సబ్ రిజిస్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు జోనల్ విధానం పై ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. వరంగల్ ఉమ్మడి జిల్లాకు కొత్తగా వచ్చిన సబ్ రిజిస్టర్లు ఎలాంటి వివాదాలకు చెందిన భూముల, ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ల జోలికి వెళ్ళటం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వీరిలో కొంతమంది ఖమ్మం జిల్లాకు చెందిన వారు కాగా మరికొంతమంది భువనగిరి జిల్లాకు చెందినవారు ఉన్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో గత 10, 12 సంవత్సరాలుగా బదిలీల ప్రక్రియ జరుగకపోవటంతో అక్కడ పనిచేసిన సబ్ రిజిస్టర్లు పలు అక్రమ రిజిస్ట్రేషన్ లకు పాల్పడ్డారని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో కొంతమంది అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడి కార్యాలయానికి వచ్చిన వారి నుండి లంచాలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కి జైలు పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీరికి తోడు జిల్లాలో పలువురు సబ్ రిజిస్టర్లు లెక్కకు మిక్కిలిగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. దాంతో జిల్లాలోని ప్రజలు సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు వెళ్లాలంటేనే భయపడి పరిస్థితి ఉండేదని గుర్తు చేసుకుంటున్నారు. ఖమ్మం నుండి బదిలీపై వచ్చిన సబ్ రిజిస్టర్లు అవినీతి రహిత సేవలు అందిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## క్షమాపణలు చెప్పిన మోదీ



**మొదటి పేజీ తరువాయి**

శివాజీ కూలిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. మనమంతా ఛత్రపతి శివాజీని దేవుడిలా కొలుస్తాం. కొందరు వ్యక్తులు దేశ భక్తులను అవమానిస్తున్నారు. వీర సావర్కర్‌ను కూడా ఇష్టారీతిగా తిట్టిపోశారు. దేశభక్తులను అవమానించినవారు క్షమాపణలు చెప్పాల్సిందే. సమరయోధులను గౌరవించాలన్న ఇంగిత జ్ఞానం కూడా వారికి లేదు. కానీ క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వెళ్లి పోరాటం చేసేందుకు సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు. నా కొత్త ప్రయాణం ప్రారంభమైంది అప్పుడే
2013లో బీజేపీ నన్ను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించింది. ప్రకటన అనంతరం నేను చేసిన మొదటి పని రాయ్‌గఢ్‌లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ సమాధిని భక్తుడిలా సందర్శించా. అప్పటి నుంచే నా కొత్త ప్రయాణం ప్రారంభమైందని' మోదీ అన్నారు. ముందు ఒక భక్తుడిగా కూర్చుని కొత్త ప్రయాణం ప్రారంభించడం అని మోదీ పాల్ఘర్‌లో అన్నారు

## హైదరాబాద్‌ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో నాలుగు లక్షల మంది ప్రైవేట్ ఏజెన్సీలు ఉన్నాయన్నారు. 1500 ఏజెన్సీలు పనిచెయ్యడం సంతోషమన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలు అనేక మందికి ఉపాధి కల్పించడం సంతోషమన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫిజికల్ సెక్యూరిటీలో పనిచేసే వారికి అండగా ఉంటుందన్నారు. కనీస వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సమ్మిట్ నగర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను పోలీస్ శాఖ ప్రోత్సహించాలన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నగరానికి ప్రభుత్వం 10 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిందని తెలిపారు. నగర ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలు అందరు తప్పకుండ లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. అట్టడుగున ఉన్న ప్రజలను ఆదుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రైవేట్ సెక్యూరిటీలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి**

మంత్రులు, జిల్లా అధికార యంత్రాంగం కలిసి పరిశీలించారు. దేవాదుల ప్రాజెక్టు పరిధిలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టుపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత క్రమంలో దేవాదుల ప్రాజెక్ట్ ఎన్నుకొని పనులు జరిపిస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తవడం వల్ల 7 జిల్లాలు వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి సస్యశ్యామలం అవుతాయన్నారు. తుది దశకు చేరుకున్న ఫెస్-3 పనుల కోసం 2 వేల 947 ఎకరాల భూసేకరణకు గ్రీన్ సిగ్నల్ లభించిందని, మొత్తం మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న ప్రణాళికతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు ఇప్పటికే భూ సేకరణతో సహా 91% పనులు పూర్తి అయినట్టు తెలిపారు.

## టీజీపీఎస్సీకి, ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ



**మొదటి పేజీ తరువాయి**

సెప్టెంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. టీజీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి జీవో 55కు సవరణ తీసుకువస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29ను సవాలు చేస్తూ ఎం హనుమాన్‌తో పాటు మరో ముగ్గురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన జస్టిస్ కె శరత్ ఇరువర్గాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గ్రూప్-1 మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని అన్నారు. మొత్తం 563 పోస్టులకు జనరల్ కేటగిరీలో 209, ఈడబ్ల్యూఎస్ 49, బీసీ(ఏ) 44, బీసీ (బీ)37, బీసీ(సీ) 13, బీసీ(డీ) 22, బీసీ(ఈ) 16, ఎస్సీ 93, ఎస్టీ 52, క్రీడాకారులు 4, దివ్యాంగులు 24 పోస్టులు చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి కేటగిరీలో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయడంలో టీజీపీఎస్సీ నిబంధనలు పాటించలేదని వ్యాఖ్యానించారు. తద్వారా రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని కోర్టుకు వివరించారు. కొన్ని విభాగాల్లో 1:50 నిష్పత్తి దాటిందని పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని న్యాయమూర్తికి వాదనలు వినిపించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలను విన్న న్యాయమూర్తి వివరణ కోరుతూ ప్రభుత్వానికి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నోటీసులు జారీ చేశారు.

## ఏఐసీసీ చీఫ్ ఖర్గేకి కేటీఆర్ రిక్వెస్ట్

హైదరాబాద్, ఆగష్టు 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణను మరో బుల్‌డోజర్ రాజ్‌గా మారకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ ఏఐసీసీ చీఫ్ ఖర్గేకి రిక్వెస్ట్‌చేశారు. ఖర్గే జీ.. మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అన్నారు. తెలంగాణలో చట్టం, న్యాయవ్యవస్థ పట్ల తీవ్ర ధిక్కారం జరుగుతున్నది. మహబూబ్‌నగర్ పట్టణంలోని 75 పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎటువంటి నోటీసులు లేకుండా కూల్చి వేశారు. నిన్నటికీనిన్న అక్రమంగా కూల్చివేసిన నిరుపేదల్లో 25 కుటుంబాలు శారీరక వికలాంగులు ఉన్నారు. ఆమోదయోగ్యమైన పద్ధతులు పాటించకుండా, విధి విధానాలు లేకుండా అమలు చేసే చట్టం చట్టమే కాదు. అడ్డగోలుగా నిరుపేదలపైకి బుల్డోజర్ నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్‌గా మార్చకుండా ఆదేశాలు ఇవ్వండి అని కేటీఆర్‌సూచించారు.

## వాయుగుండంగా మారనున్న బంగాళాఖాతం అల్పపీడనం

**మొదటి పేజీ తరువాయి**

అల్పపీడనం ప్రభావంతో పలుజిల్లాల్లో వర్షాలు కురిశాయి. మరోవైపు ఎగువ రాష్ట్రాల్లో వర్షాలకు ప్రాజెక్టులకు వరద పోటెత్తుతుంది. జూరాలా, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు భారీగా ఇన్ ఫ్లో వస్తోంది. రాష్ట్రానికి హెవీ రెయిన్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని చెప్పారు. అల్పపీడనం రేపు వాయుగుండం బలపడే అవకాశముందన్నారు. వచ్చే 4 రోజులు రాష్టంలో వర్షాలుంటాయనన్నారు. అతిభారీ వర్షాలు కురిసే చాన్స్ ఉండటంతో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్టిచ్చారు. ఇవాళ 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. హైదరాబాద్ లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురవొచ్చుని తెలిపారు అధికారులు. ఉత్తరఈశాన్య జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. శనివారం 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్టిచ్చారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని తెలిపారు. మరో 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేశారు.ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలుంటాయని అంచనా వేశారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. సిటీలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు, ఉత్తర ఈశాన్య జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ నగరంలో ఉదయం నుంచి వాతావరణం మేఘావృతమైంది. పలు జిల్లాల్లో భారీవర్షాలు కురిశాయి. జగిత్యాల జిల్లాలో కుండపోత వాన కురిసింది. భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టుప్రాంతాల్లోకి వరదనీరు చేరింది. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. గోవిందుపల్లెలోని వెంకటాద్రి నగర్ బ్రిడ్జి నీట మునిగింది. బ్రిడ్జ్ పై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సహాయక చర్యలు చేపట్టారు అధికారులు. ఎమర్జెన్సీ అవసరాల్లో ప్రజలను బుల్డోజర్ల సహాయంతో బ్రిడ్జి దాటించారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలోనూ పలు మండలాల్లో భారీవాన పడింది.వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు.. వర్షంలోనే స్వామివారిని దర్శించుకున్నారు. ఎగువరాష్ట్రాల్లో వర్షాలకు కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కృష్ణానది ప్రాజెక్టుల్లోకి భారీగా వరద వచ్చిచేరుతుంది. జూరాలా, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు ఇన్ ఫ్లో కొనసాగుతుంది. జూరాలకు 3లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండటంతో..42గేట్లు ఎత్తి 3లక్షల 6వేల 494 క్యూసెక్కుల నీరు దిగువకు రిలీజ్ చేస్తున్నారు అధికారులు. శ్రీశైలం నీటిమట్టం గరిష్టస్థాయికి చేరుకుంది. 2లక్షల 86 వేల 434 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో 10 గేట్లు ఎత్తి 3లక్షల 48 వేల 235 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885అడుగులు కాగా.. ప్రస్తుతం 884 అడుగులకు చేరింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ డ్యామ్ కు భారీవరద వస్తోంది. 26 గేట్లను ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు అధికారులు. సాగర్ కు ఇన్ ఫ్లో 2లక్షల 98 వేల 327 క్యూసెక్కులుండగా.. 3లక్షల 32వేల 836 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా..ప్రస్తుత నీటిమట్టం 589 అడుగులు కొనసాగుతోంది.

## ఓయు భూముల పరిరక్షణకు సర్కారు చర్యలు

**మొదటి పేజీ తరువాయి**



ఫెన్సింగ్ చేయించాలని నిర్ణయించింది. దీని ద్వారా వర్సిటీ బౌండరీలను డిజిటలైజ్ చేయనున్నారు. దీనికోసం ఇస్రోతో వర్సిటీ చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఒప్పందం చేసుకోనున్నది. హైదరాబాద్ సిటీలో ఓయూ, దాని అనుబంధ కాలేజీలకు వందలాది ఎకరాల భూమి ఉంది. వర్సిటీ మెయిన్ క్యాంపస్ కే 1,600 ఎకరాల భూమి ఉండగా అందులో కొంత ఆక్రమణలకు గురైంది. దీనిపై విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు తరచూ ఆందోళనలు చేస్తున్నాయి. భూములు ఆక్రమించుకున్న వాళ్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటున్నారు. వర్సిటీ భూములు ప్రైమ్ ఏరియాలో ఉండటంతో వాటిని పరిరక్షించడం వర్సిటీ అధికారులకు పెద్ద ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో వర్సిటీ ల్యాండ్ రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సర్కారు నిర్ణయించింది. దీనికోసం ఇస్రో అనుబంధ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) సహకారంతో జియో ఫెన్సింగ్ చేయించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఇస్రో అధికారులతో ఓయూ అధికారులు చర్చలు కూడా చేశారు. త్వరలోనే ఎంఓయూ కుదరనున్నది. ఓయూ క్యాంపస్ తో పాటు దాని అనుబంధ అటానమస్ కాలేజీల భూములతోపాటు ఇతర ప్రాంతాల్లోని వర్సిటీ భూములకూ ఫెన్సింగ్ చేయించనున్నారు.

**వర్సిటీకీ డిజిటల్ బౌండరీ**

ఓయూ అధికారులు ఇచ్చే అధికారిక భూముల వివరాల ఆధారంగా వర్సిటీకి డిజిటల్ బౌండరీలు రానున్నాయి. శాటిలైల్ ద్వారా జీపీఎస్ కోఆర్డినేషన్ తో వర్సిటీ బార్డర్ లైన్ ఇవ్వనున్నారు. దీంట్లో ఇప్పటికే ఆక్రమణలో ఉన్న భూముల వివరాలనూ పొందుపర్చనున్నారు. అయితే, ఇతరుల ఆక్రమణలో ఉన్నవి. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు రెడ్ మ్యాప్ (ప్రత్యేకంగా కనిపించేలా) వేయనున్నారు. గూగుల్ ద్వారా యూనివర్సిటీ భూములను ఈజీగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇస్రో తయారుచేసిన కార్టోశాట్-3 శాటిలైట్ ద్వారా రోజువారి ఫొటోలనూ తీసుకునే అవకాశం ఉంటుంది. వర్సిటీ పరిధిలోని భూమిపై కనిపించే చిన్న వస్తువులనూ గుర్తించేంత హై రిజల్యూషన్ ఫొటోలనూ ఆ శాటిలైట్ తీయనున్నది. దీంతో ప్రతి వారంరోజులకోసారి వర్సిటీని పరిశీలించినా ఆక్రమణలను ఈజీగా గుర్తించే అవకాశం ఉంటుంది. తద్వారా కబ్జాలకు చెక్ పెట్టొచ్చని సర్కారు భావిస్తోంది.

**ఇస్రోతో త్వరలోనే ఎంఓయూ**

యూనివర్సిటీ ల్యాండ్స్‌ను రక్షించేందుకు జియో ఫెన్సింగ్ కోసం ఇప్పటికే ఇస్రో అధికారులతో ప్రైమరీ చర్చలు జరిగాయి. ఎంఓయూ చేసుకోవాలని అనుకున్నం. జియో ఫెన్సింగ్ ద్వారా వర్సిటీ బౌండరీలను ఈజీగా గుర్తించే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని వర్సిటీ పరిధిలోని భూములన్నింటికీ జియో ఫెన్సింగ్ చేయించాలని నిర్ణయించాం.

## వాయిదా పడ్డ మిలద్-వున్-నబి ఉత్సవాలు

**మొదటి పేజీ తరువాయి**



నిర్వహణ కమిటీ నిర్ణయం తీసుకుంది. 19వ తేదీన ఈ ఉత్సవాలను నిర్వహించడానికి అంగీకరించింది. హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా నిర్వహించే వినాయక చవితి వేడుకలను దృష్టిలో ఉంచుకుని మిలద్ కమిటీ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ పండగలు కలిసి వచ్చినందున వాటి ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబరు 7 నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆరంభమౌతాయి. 17వ తేదీన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని చేపడతారు. దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యంత వైభవంగా వినాయక చవిత పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది హైదరాబాద్‌లో. 16వ తేదీ నాడే మిలాద్-వున్- నబి పండగ రావడం, అదే రోజున హైదరాబాద్‌లో భారీ ఎత్తున మహ్మద్ ప్రవక్త ప్రదర్శనలను నిర్వహించాల్సి రావడం వల్ల ప్రభుత్వం రంగంలోకి దిగింది. మిలాద్-ఉన్-నబీ ప్రదర్శనలను వాయిదా వేసుకోవాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి మిలద్ వేడుకల నిర్వహణ కమిటీ సానుకూలంగా స్పందించింది. 19వ తేదీన ఈ ఉత్సవాలను వాయిదా వేసినట్లు వెల్లడించింది. మహ్మద్ ప్రవక్త 1,499వ జయంతి వేడుకలను సెప్టెంబర్ 16వ తేదీనాడే ఘనంగా నిర్వహిస్తామని తెలిపింది. 2025లో మహ్మద్ ప్రవక్త 1500వ జయంతి వేడుకలను ఏడాది పాటు నిర్వహించేందుకు అనుమతించాలని మిలాద్ ఉన్ నబీ కమిటీ రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. జిల్లా కేంద్రాల్లో మసీదుల అలంకరణ, ఊరేగింపులకు అనుమతి ఇవ్వాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. నిబంధనల ప్రకారం అనుమతులు ఇస్తామని అన్నారు.

## హెల్త్ సిటీ, టిమ్స్ హాస్పిటళ్ల వ్యయాన్ని పెంచడంపై ఎంక్వైరీ

**మొదటి పేజీ తరువాయి**

ఎంక్వైరీ చేసి, తనకు నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు. ఈ మేరకు మూడు రోజుల క్రితం సీఎం ఆదేశాలు ఇవ్వగా, విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించారు. ఆరోగ్యశాఖపై మూడ్రోజుల క్రితం సీఎం రివ్యూ చేశారు. ఈ సమావేశంలో హాస్పిటళ్ల నిర్మాణాల అంశం ప్రస్తావనకు వచ్చింది. అంచనాలను భారీగా పెంచడంపై ఈ ఏడాది జూన్ చివరిలో వరంగల్ పర్యటనకు వెళ్లినప్పుడే సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు మరోసారి ఆ అంశంపై ఆయన ఆరా తీశారు. అంచనాలపై పెంపుపై ఆర్ అండ్ బీ అధికారులు సహేతుకమైన కారణాలు చూపకపోవడంతో సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేయాలని ఆదేశించారు.

**రూ.1100 కోట్ల నుంచి రూ.1726 కోట్లకు**


వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణానికి 2021 డిసెంబర్ 4న ప్రభుత్వం జీవో 158 విడుదల చేసింది. హెల్త్ సిటీ నిర్మాణానికి రూ.1100 కోట్లు అవసరమవుతాయని పేర్కొంది. సివిల్ వర్క్స్, పారిశుద్ధ్యం, మంచినీరు, మెకానికల్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, హాస్పిటల్‌కు అవసరమైన ఎక్విప్‌మెంట్, ఇతర అన్ని పనులకు కలిపే ఇంత మొత్తం అవసరం అవుతాయని స్పష్టంగా తెలిపింది. ఆ వెంటనే హెల్త్ సిటీ నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. ఏడాది తర్వాత ఓసారి, ఆ తర్వాత మరోసారి అంచనా వ్యయాన్ని సవరిస్తూ పోయారు. రెండు టర్మ్‌ల్లో కలిపి ఏకంగా 56 శాతం అంచనా వ్యయాన్ని పెంచేశారు. రూ.1100 కోట్ల వ్యయం కాస్తా, రూ.1726కు పెరిగిపోయింది. ఇందుకు సంబంధించిన జీవోలను గత ప్రభుత్వం రహస్యంగా ఉంచింది. రేవంత్ సర్కార్ వచ్చాక హాస్పిటళ్ల నిర్మాణంపై రివ్యూ చేయడంతో, అడ్డగోలు పెంపు కథ బయటకొచ్చింది. పెరిగిన అంచనా వ్యయంలో సెరామిక్ టైల్స్ కొనుగోలుకే సుమారు రూ.వంద కోట్లు వ్యయాన్ని పెంచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి కోరారు. భక్తులకు సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలన దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా వదిలేయడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిని మరో స్థాయికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి స్టేటస్ రిపోర్టు తనకు అందించాలన్నారు.
టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించండి: సీఎం రేవంత్ స్పీడ్ ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కొత్త పాలసీ రూపొందించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు. ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వీటితోపాటు హెల్త్ టూరిజంను కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం పేర్కొన్నారు. ఉన్న వనరుల అభివృద్ధికి అవసరమైనచోట పీపీపీ విధానాన్ని అవలంభించాలని సలహా ఇచ్చారు. అవకాశం ఉన్నచోట హెలీ టూరిజం అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో రూ.10 కాయిన్ తీసుకోవాలని ఆదేశాలు




**మొదటి పేజీ తరువాయి**

ఉన్నాయని చెబుతూ వస్తోంది. కానీ, దుకాణాదారులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్టోర్లలో వాటిని అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణ సమయాల్లో టికెట్ల కోసం ప్రయాణికులు ఇస్తున్న రూ.10 నాణాలను తీసుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. పది కాయిన్స్ తీసుకునేలా అన్ని డిపోల మేనేజర్లు డ్రైవర్లు, కండక్టర్లను ప్రోత్సహించాలని టీజీఎస్ఆర్టీసీ ఆదేశాలు జారీచేసింది. ఇక మీదట ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని కోరింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## పొంచి ఉన్న కాలుష్య ముప్పు....

కాలుష్యాన్ని నియంత్రించుకోలేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరిస్ హెచ్చరించారు. వాతావర్ణ మార్పుల కారణంగా సముద్రం మానవాళిని ముంచేయడానికి సిద్ధంగా ఉందని ఆయన అంటున్నారు. ముఖ్యంగా పసిఫిక్ మహా సముద్ర ప్రాంతానికి ఈ ముప్పు ఎక్కువగా పొంచి ఉందని అంటున్నారు. టోంగా లో జరుగుతున్న పసిఫిక్ ఐలండ్ ఫోరమ్ లీడర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ విషయాలను వెల్లడించారు. పెరుగుతున్న సముద్ర మట్టాలు మన జనావాసాలను చేరుకుని ముంచెత్తుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి రెండు ప్రత్యేక నివేదికలు విడుదల చేసింది. ఈ నివేదికల ప్రకారం పసిఫిక్ నైరుతి ప్రాంతం ప్రధానంగా మూడు సమస్యలను ఎదుర్కొంటోందని తెలుస్తోంది. పెరుగుతున్న సముద్ర నీటి మట్టాలు, సముద్రపు నీటిలో పెరుగుతున్న ఆమ్లీకరణ (ఎసిడిటీ), సముద్రపు నీటిలో పెరుగుతున్న వేడి అనే ఈ మూడు సమస్యలని 'స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ ఇన్ ది సౌత్ వెస్ట్ పసిఫిక్' నివేదిక తెలిపింది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల ఏర్పడే కర్బన ఉద్గారాల కారణంగా భూగోళం మండిపోతోందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమస్యకు ప్రధాన కారణమని, ఈ వేడి ప్రభావం సముద్రాలపై పడిందని అని గ్యుటెరిస్ తన ప్రసంగంలో చెప్పారు. 'మార్పుని ఎదుర్కొందాం' అనే నినాదంతో సమావేశాలు మొదలయ్యాయి. కాగా ఈ కార్యక్రమం ప్రారంభం రోజున ఆడిటోరియంలోకి వరద నీరు పోటెత్తింది. భూకంపం కారణంగా స్థానికంగా కొన్ని ప్రాంతాలు ఖాళీ చేయాల్సి వచ్చింది. దీన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామనేదానికి ఇదే ఉదాహరణ అని, ఎలాంటి అననుకూల పరిస్తితులనైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని గ్యుటెరిస్ పిలుపునిచ్చారు. సమద్ర మట్టాల పెరుగుదలపై ఐక్యరాజ్య సమితి యాక్షన్ టీమ్ ఒక నివేదిక విడుదల చేసింది. గత 3వేల ఏళ్లతో పోలిస్తే ప్రపంచ సముద్ర మట్టాల నగటు ఇంతకు ముందెన్నడు లేనివిధంగా పెరుగుతోందని పేర్కొంది. గత 3 వేల ఏళ్లతో పోల్చితే సముద్ర నీటి మట్టాలు గణనీయంగా పెరుగుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గడిచిన మూడు దశాబ్దాలలో సముద్ర నీటి మట్టం 9.4 సెంటీమీటర్లు పెరగ్గా, పసిఫిక్ ప్రాంతంలో మాత్ర 15 సెంటీమీటర్లు పెరగడం ఆందోళనకు గురిచేస్తోంది. ఆస్ట్రేలియా, అయోటెరోవా వంటి దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. సెక్రటరీ జనరల్ గ్యుటెరిస్ అధ్యక్షతన జరిగిన ఈ పసిఫిక్ ఐలాండ్స్ ఫోరమ్ లీడర్స్ మీటింగ్‌లో ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ తోపాటు మరో 18 పసిఫిక్ దీవుల నాయకులు హాజరయ్యారు. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడానికి బదులుగా గ్యాస్ వెలికితీత, వినియోగాలను 2050 వరకు లేదా ఆపైన కూడా కొనసాగిస్తామని ఈ ఏడాది మొదట్లో ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ చెప్పారు. దీంతో ఈ సమావేశానికి హాజరైన పసిఫిక్ దీవుల అధినేతలంతా ఆస్ట్రేలియాను ఏకాకిని చేశారు. భూతాపాన్ని 1.5 డిగ్రీలు తగ్గించాలన్న 2015 నాటి పారిస్ ఒప్పందానికి ప్రపంచ దేశాలన్నీ కట్టుబడి ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలు తగ్గిస్తేనే గ్రీన్‌ల్యాండ్, అంటార్కిటిక్ మంచు పొరలు కూలిపోవడాన్ని ఆపగల అవకాశాలు సజీవంగా ఉంటాయని గ్యుటెరిస్ అభిప్రాయపడ్డారు. ఇటు ఆంధ్రలోనూ..సాధారణంగా ప్రకృతి విలయాలు సంభవించినప్పుడు అంటే భూకంపాలు, సునామీ వంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు సముద్రం వెనక్కు వెళ్లడమో లేదంటే ముందుకు రావడమో జరుగుతూ ఉంటాయి విశాఖ పట్నంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం ఆర్కే బీచ్‌లో సముద్రం వెనక్కి వెళ్లింది. విశాఖ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్కే బీచ్. ప్రతి రోజూ వేలాది మంది సందర్శకులు, పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారు. అయితే తాజాగా ఇక్కడ ఓ అద్భుత దృశ్యం కనిపించింది. దాదాపు 400 మీటర్ల దూరం సముద్రంలోని నీళ్లు వెనక్కు వెళ్లాయి. సముద్రం లోపలికి వెళ్లడంతో రాళ్ళు, శిలలు బయటపడ్డాయి. సముద్రంలోన నీరు మీటర్ల మేర వెనక్కు వెళ్లిందని తెలిసి ఈ వార్త దావనంలా వైజాగ్ మొత్తం నిమిషాల్లో వ్యాపించింది. గతంలో అంటే ఈ ఏడాది జనవరిలోనూ సముద్రం వెనక్కు వెళ్లింది. అయితే ఇలా సముద్రం వెనక్కు జరగడంపై నిపుణులు విశ్లేషించారు. చంద్రుడు, సూర్యుని గురుత్వాకర్షణ శక్తి వల్లే సముద్రంలో ఆటుపోట్లు ఉంటాయని, అప్పుడు సముద్ర జల్లాల్లో పెరుగుదల, తగ్గుదల ఉంటుందని చెబుతున్నారు. అలాగే సముద్రంలో జరిగే అనేక పరిణామాల వల్ల కూడా ఇలాంటి పరిణామాలు ఏర్పడతాయని చెబుతు న్నారు. దీని వల్ల సముద్రంలో నీరు వెనక్కు జరుగుతుందని అంటున్నారు. సూర్యుడితో పోలిస్తే చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి అధికంగా ఉంటుందని.. భూమికి దగ్గరగా ఉండటమే ఇందుకు కారణమంటున్నారు. ఈ ఆటుపోట్లకు చంద్రుడని చెబుతున్నారు. వీటికి అలలు కూడా ఓ కారణమంటున్నారు. సముద్రం వెనక్కు వెళ్లడానికి మరో రీజన్ కూడా ఉంటున్నారు. సముద్రం ఉపరితలంపై నీటికణం పైకి చేరినప్పుడు కాస్త నెమ్మదించిన సమయంలో గురుత్వాకర్షణ శక్తి దానిని వెనక్కి లాగుతుంది. దీంతో పైకి వచ్చి నీటి కణం తిరిగి దాని అసలు స్థానానికి చేరుకుంటుంది. ఈ కారణంగానే సముద్రపు నీరు ఒడ్డుకు వచ్చి.. ఆ తర్వాత వెనక్కి నెట్టబడుతుందని మరికొంతమంది నిపుణులు చెప్తున్నారు. అయితే ఇలా సముద్రం వెనక్కు వెళుతున్నప్పుడు పర్యాటకులు కాస్త అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అలలు వెంట పరిగెత్తడం చేయరాదని, సముద్ర తీర ప్రాంతాన్ని దూరం నుండే ఎంజాయ్ చేయాలని, దగ్గరకు వెళ్లకూడదని సూచిస్తున్నారు.

# ప్రతి కార్యకర్త బిజెపి పార్టీ సభ్యత్వానికి కృషి చేయ్యాలి

♦ అశ్విని రాధ మహిళా మోర్చా నాయకురాలు వనపర్తి జిల్లా



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త సభ్యత నమోదు కు కృషి చేయాలని వనపర్తి జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అశ్విని రాధా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం హైదరాబాదులో స్వయంగా పాల్గొన్న అశ్విని రాధ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి బూతులో 200 పై చిలుకు సభ్యత్వాలు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్టేట్ కోశాధికారి జ్యోతి రమణ మాట్లాడుతూ, ఇప్పటికే ప్రపంచంలో 11 కోట్ల సభ్యత్వాలతో బిజెపి పార్టీ ప్రపంచంలో పెద్ద రాజకీయ పార్టీగా ఉందని,రాబోయే రోజుల్లో పాత రికార్డును తిరగరాసే విధంగా పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కోసం కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు బిజెపి పార్టీ పుంజుకుంటుందన్నారు. టౌన్ ప్రెసిడెంట్ జి.కవిత యాదవ్ మాట్లాడుతూ, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలో, బిజెపి పార్టీకి గణనీయంగా ఓట్లు రావడం జరిగిందని, పెద్దమందడి మండలంలో అన్ని పార్టీల కంటే బిజెపి పార్టీకి ఎక్కువ ఓట్లు రావడం చూస్తే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని బూతు స్థాయి నాయకుల నుండి, మండల స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, స్టేట్ కోశాధికారి జ్యోతి రమణ, టౌన్ ప్రెసిడెంట్ జి.కవిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాలకు అండగా ఉంటా

♦ ఒక్కో కుటుంబానికి రూ.25000 తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆదెరువు కోల్పోయిన ఆ కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మొదటగా మృతి చెందిన యువకుడు శ్రీపురంచందు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించే వారి తల్లిదండ్రులను ఓదార్చి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.25000 అందించారు.అనంతరం మరో యువకుడు కావలి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యులకు రూ .25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద ఆయన అందించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం





– పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

ఆత్మకూరు, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు నందు ఆత్మకూరు మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల యొక్క నివారణ సలహాల సూచనల కరపత్రాలను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, వార్డ్ కౌన్సిలర్ యాదమ్మ,కార్యాలయ సిబ్బంది ఆర్పీలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్ ల పంపిణి

■ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్



జవహర్ నగర్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): పేదింటి ఆడ బిడ్డలకు ఆసరగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు నిలుస్తున్నాయని ఈటల అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్ తహశీల్ మీటింగ్ హాల్లో కాప్రా తహశీల్దార్ సుచరితా అధ్యక్షతన శుక్రవారం ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ రాజేందర్ ల సమక్షంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ ఈటల మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో కళ్యాణలక్ష్మివెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. అనంతరం 198 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, మాజీ మేయర్ మేకల కావ్య. కార్పొరేటర్లు. కోఆప్షన్సభ్యులు, రెవెన్యూ. మున్సిపల్సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు. 8 నెలలకు చెక్కులు అందచేయక పోవడం దారుణం. పెళ్ళి పందిరిలోనే ఆడబిలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు అందజేస్తే బాగుంటుందని, 8 నెలల తర్వాత చెక్కులు అందజేయడం దారుణమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వాఖ్యానించారు. తులం బంగారం ఇస్తామని ఆడబిడ్డలకు ఊకదంపుడు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలలు గడుస్తున్న తులం బంగారంపై మాట ఎత్తకపోవడం దుర్మార్గమన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం





పెబ్బేరు, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీ కి చెందిన గంధం బాలస్వామి, చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గాడిమూడి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుల కుటుంబాలకి 5వేల రూపాయల చొప్పున పంపించగా మృతుల కుటుంబాలకు గంధం రాజశేఖర్, మాజీ డైరెక్టర్ రాములు కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి వినయ్, గంధం పాండు,గాంధీ కాలనీ పెద్దలు బుచ్చన్న, భారన్న, పెంటన్న, గోవిందు, రాముడు, రాజా గౌడ్, మాసన్న, సలీమ్, రాములు, జనార్దన్ గౌడ్, బి.కృష్ణయ్య, పరుశరాములు, చిన్నరాములు, రాములు, ఆంజనేయులు, మల్లెపల్లె భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



తుడి శ్రీనివాస్ రెడ్డి మండల సమన్వయకర్త పెద్దమందడి

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, మద్దిగట్ల గ్రామంలో సాకలి లక్ష్మమ్మ మరణించడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తుడి శ్రీనివాస్ రెడ్డి కి, విషయం తెలుపగా వెంటనే స్పందించి, మృతురాలి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ,5000 స్థానిక నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ.సత్య రెడ్డి, మాజీ ఎంపిటిసి రామచంద్ర గౌడ్, మాజీ సర్పంచి చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్, కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ కె.జనార్ధన్, రాయి కంటి నాగన్న, రాములు గౌడ్, భీమని పెంటన్న, శివారెడ్డి, పి. బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు,ఇళ్లు కేటాయించాలి



వినతిపత్రం అందజేసిన రోడ్డు బాధితులు

పెబ్బేరు, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి న్యాయం చేయాలని ఇళ్లు కోల్పోయిన బాధితులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామికి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మేము గత ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో భాగంగా విలువైన ఇండ్లను ప్లాట్లను పోగొట్టుకున్నామని, గత ప్రభుత్వం మాకు ఇండ్లు ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని, ఇప్పటికైనా మాపై దయ ఉంచి రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు ప్లాట్లు పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు మరియు ఇల్లు కట్టించాలని కోరారు. కార్యక్రమంలో బాధితులు జి.ఎల్లన్న గౌడ్, స్వామి, శ్యామ్ లాల్, కృష్ణాజి, సహదేవుడు, రాముడు, సదామణి, జనార్దన్ గౌడ్, భారతి తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయవద్దు



– ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ఖలీల్ ఖలీల్వాడి ప్రాంతంలో రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేయవద్దని హాస్పిటల్ సిబ్బందికి అక్కడ ఉన్న దుకాణ సముదాయం వారికి నిజామాబాద్ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ సూచించారు. ఈ మేరకు శుక్రవారం రోడ్డుమీద ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వెహికల్స్ ని క్రేన్ ద్వారా పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు మీద వాహనాలు నిలబడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని, అక్కడ హాస్పిటల్ సముదాయం ఉన్నవారు, దుకాణదారులు, తప్పనిసరిగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ ఏర్పరచుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. నిజామాబాద్ నగరంలో ఎక్కడైనా వాహనదారులు వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేసి వెళ్తే పట్టి వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్ తరలించడమే కాకుండా జరిమానాలను సైతం విధిస్తామని ప్రజలకు హెచ్చరించారు. పార్కింగ్ ఉన్నచోట వాహనాలను పార్కింగ్ చేస్తే ట్రాఫిక్కు ఇబ్బంది కలవకుండా ఉంటుందని దీనిని ప్రజలు గ్రహించాలన్నారు. వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయడం ద్వారా నగరంలో ప్రయాణించే వాహనదారులకు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కునే పరిస్థితి ఎదురవుతుందని కావున ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తూ ఇతరులకు ఇబ్బందిని కలవకుండా చూడాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు.

# కొత్త రేషన్ కార్డులు అందించండి

**– ప్రభుత్వానికి సిపిఐ విజ్ఞప్తి**

పాలకవీడ, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన ఈ పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అందువల్ల ఇప్పుడు ఏర్పడ్డ తెలంగాణ సర్కారు అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని 6 గ్యారంటీ సంక్షేమ పథకాల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని తక్షణమే అమలు చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అయితే ఆయా పథకాలు పొందాలంటే రేషన్ కార్డులు కీలకము కానున్నాయని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రేషన్ కార్డు అనేది అత్యంత ప్రాధాన్యతతోకూడిన అంశమని, అందువల్ల రేషన్ కార్డు లేని వారు తమకు ఈ ఆరు గ్యారంటీలు వర్తించవేమోనని భయంతో ఉన్నారని అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియపై ఫోకస్ చేయాలనీ కార్డులు లేక ఎన్నో ఏళ్లుగా సంక్షేమ



పథకాలకు దూరమయ్యారని అలాగే రేషన్ బియ్యం పొందలేకపోతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారని ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ రేషన్ కార్డులు ఇవ్వాలని, గత పది సంవత్సరాల కాలంలో పెళ్లి అయిన కొత్త జంటలకు వారి సంతానానికి, దురదృష్టవశాత్తు గతంలో కూడా రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు అందించి వారికి భరోసా కల్పించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఇచ్చినఆరు గ్యారెంటీలలో 500 కే గ్యాస్ పథకం అందరికీ అందడం లేదని, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ కూడా అర్హులందరికీ అందడం లేదని రెండు లక్షల రుణమాఫీ కూడా కొంత ఇబ్బందికరంగానే ఉన్నదని అందువల్ల పథకాల అమలులో ప్రజలను –అధికారులను భాగస్వామ్యం చేసి పథకాలను విజయవంతం గా అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**♦ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

ములుగు జిల్లా, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి. రైతును రాజు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం సమావేశ మందిరం లో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి వ్యవసాయ, వైద్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, రైతులను అన్ని విధాల ఆదుకోవడం కోసం, సహాయం చేస్తూ రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్యాంకర్లు రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు పెట్టవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. ప్రజలు ఎవరు కూడా జ్వరాల బారిన పడి మృతి చెందవద్దన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు





తీసుకుంటామని హెచ్చరించారు. ములుగు జిల్లాలో పని చేసే ఉద్యోగులు అందరూ కూడా మంచి సామర్థ్యం నైపుణ్యాలు ఉన్నవారే పని చేస్తున్నారని అదే విధంగా తమ సామర్థ్యాలను పదును పెడుతూ నూతన ఆలోచనలు, నూతన విధానాలు పరిపాలన కి తీసుకురావాలని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులు పని చేసే ప్రాంతాలలో తలెత్తే సమస్యలను ఏ విధంగా పరిష్కరిచాలో ఆలోచించాలని , అధికారులు ప్రజలకోసం చేసే మంచి పనులు చరిత్ర లో నిలిచిపోతాయని, జిల్లాలో పని చేసే ప్రతి ఉద్యోగి పోటీ తత్వం తో పని చేస్తూ ములుగు జిల్లాను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకురావాలని అన్నారు. అంతకుముందు మండల కేంద్రం ఫిష్ మార్కెట్ నుంచి వై జంక్షన్ వరకు సి ఆర్ ఆర్ 75 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను, సుమారు 30 లక్షల నిధులతో నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం అదనపు గదుల భవనం ను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపర్ ఇండెంట్ జగదీశ్వర్, మెడికల్ క ప్రిన్సిపాల్ మెహన్ లాల్, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులు, వైద్య అధికారులు, మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై మేనేజర్ రాంపతి , ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీఓ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించిన వైద్య బృందం





మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ ఆధ్వర్యంలో, మహబూబాబాద్ జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రైవేట్ హాస్పిటల్లో, సీజనల్ వ్యాధులు, కీటక జనత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, సంబంధిత కేసులు ఆసుపత్రిలలో నమోదు జరిగితే అట్టి వివరాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో తప్పని సరిగా సమాచారం అంధించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. రక్త పరీక్షలు మరియు ఆసుపత్రులలో, పరీక్షలకు సంబంధించిన ఫీజు వివరాలను, స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే విదముగా ప్రదర్శించాలన్నారు. హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని, హెచ్చరించడం జరిగింది. ఈ రోజు జిల్లాలోని 14 ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగిందని ఇందులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నిబంధనలను ఉల్లంగించిన వాటిని గుర్తించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, డిప్యూటీ డిఎంహెచ్వోప్రమీల , ప్రోగ్రాం అదికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె.వి రాజు,గీత, సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, ఇన్ చార్జ్ డి పిహెచ్ఎన్ఓ మంగమ్మ , అరుణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాన్సువాడ సబ్ కలెక్టర్ గా కిరణ్ మయి కొప్పిసెట్టి ఐఏఎస్

సన్మానించి పుష్పగుచ్చం అందజేసిన మద్నూర్ తాసిల్దార్

మద్నూర్: శుక్రవారం నాడు బాన్సువాడ సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కిరణ్మై కొప్పిశెట్టి ఐఏఎస్ అధికారికి మద్నూర్ తాసిల్దార్ ఎండి ముజీబ్ సన్మానిస్తూ పుష్పగుచ్చం అందజేసి నమస్కారాలు తెలిపారు. అదేవిధంగా బాన్సువాడ ఆర్డీవో గా ఐదు నెలలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రమేష్ రాథోడ్ కు సన్మానించి పుష్పగుచ్చని అందజేశారు.



# స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ సమస్యలను పరిష్కరించాలి

**– పీడిఎస్యు ఆధ్వర్యంలో రాస్తారోకో**

హైదరాబాద్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని, సాంఘిక, సంక్షేమ హాస్టల్ లలో మౌలిక వసతులను కల్పించాలని, శ్రీచైతన్య, నారాయణ తదితర కార్పొరేట్ కళాశాలలో ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలని, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారాన్ని, వసతిని కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో దిల్ సుఖ్ నగర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా విద్యారంగంపై అనేక హామీలు కురిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా నాటి నుండి విద్యారంగంపై దృష్టి సారించడం లేదని బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అర–కోర నిధులు కేటాయించి విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ బకాయిలు నేటికి వేల కోట్లలో పెండింగ్ లో ఉన్నాయని బకాయిలు పెండింగ్లో ఉండటం మూలాన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాలయాల్లో స్కాలర్షిప్ ఆదారిత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంతటి సమస్యను ప్రభుత్వం పట్టనట్లు ఉండడం శోచనీయం అని, అదేవిధంగా పేద, నిరుపేద విద్యార్థులు ఉండే సాంఘిక మరియు సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దయనీయంగా ఉందని వసతి గృహ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని కనీస వసతులు అయినా మంచినీరు, మరుగుదొడ్లు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచకుండా కొత్త మెనూ తయారు చేయకుండా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా పెంచకుండా విద్యార్థులను ప్రభుత్వమే ఇబ్బందులకు గురి చేస్తుందని మరోపక్క గురుకులాలు సమస్యలకు నిలయాలుగా మారాయని అద్దె




భవనాలలో గురుకులాలను నిర్వహిస్తూ విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించకుండా కనీస వసతులను ఏర్పాటు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గాలిలో దీపాలుగా గురుకులాల పరిస్థితి ఉందని నారాయణ శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ కళాశాలలకు వెన్నుదన్నుగా నిలుస్తూ అందులో జరుగుతున్న ఫీజులు దోపిడిని అరికట్టకుండా నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారని ఎంతోమంది విద్యార్థులు మానసిక ఇబ్బందులకు గురై ఆత్మహత్య చేసుకున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగానికి కండ్లు మాత్రం కనిపించడం లేదని తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని విద్య రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గణేష్, సైదులు, ధరణి, సుమన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


ఇట్లు
గణేష్
PDSU గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం

# వేల్పుగొండ లో దేవతల కొండపై గుప్త నిధుల తవ్వకాలు?

**♦ 11వ శతాబ్దానికి చెందిన విగ్రహాన్ని దొంగిలించిన దుండగులు**



టేక్మాల్, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని కాకతీయుల కాలానికి చెందిన అతి పురాతనమైన 11వ శతాబ్దానికి చెందిన తుంబురీశ్వరాలయం ఉన్నది. చుట్టుకొండలు కొండలమధ్యలో 300 ఎకరాల విస్తీర్ణంతో కొలను కలిగి ఉంటుంది. ఈ కొలను మధ్యలో ఓ పెద్ద గుట్ట ఉంటుంది. దానినే దేవతల గుట్టగా పూర్వీకులు పిలిచేవారు. ఈ గుట్ట లోపల పెద్ద పెద్ద గృహాలు ఉంటాయి. గుట్ట పైబాగన దిగంబర బాహుబలి కాలభైరవ విగ్రహం నిటారుగా నిలబడి ఉంటుంది. ఈ విగ్రహం సుమారు 11వ శతాబ్దానికి చెందిందని ఇక్కడ ఉన్న శిలా శాసనాలు తెలుపుతాయి. గతంలో కొంతమంది దుండగులు, నిటారుగా ఉన్న ఏకశిలా దిగంబర బుద్ధ విగ్రహాన్ని దొంగిలించాలని ప్రయత్నించారు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. అంత సర్దుమనిగింది అనుకున్న క్రమంలోనే శుక్రవారం ఉదయం సూరంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మేకల కాపరులు మేకల మేతకు ఈ దేవతల కొండపైకి వెళ్లారు. అక్కడ విగ్రహం లేకపోవడంతో చుట్టుపక్కల పొదలలో చూడగా (బులోరా) వాహన టైర్లు పెద్ద పెద్ద కర్రలు వరుస క్రమంలో కనిపించడంతో కాస్త దగ్గరకు వెళ్లి చూడగా విగ్రహాన్ని దొంగిలించారని వారికి అనుమానం వచ్చి సూరంపల్లి



వేల్పుగొండ గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వెంటనే గ్రామ పెద్దలు యువకులు వెళ్లి చూశారు. అక్కడ విగ్రహాన్ని దొంగిలించడం జరిగిందని తెలుసుకున్నారు. ఇరు గ్రామస్తుల పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగానే పోలీస్ సిబ్బంది వచ్చి విగ్రహం ఉన్నచోట చుట్టుపక్కల పరిశీలించగా విగ్రహాన్ని తరలించడానికి గల పూజా సామాగ్రి టైర్లు కర్రల తాళ్లు నీటిలో తరలించడానికి ట్రాక్టర్ ట్యూబుల సహాయంతో విగ్రహాన్ని తీసుకెళ్లినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ ఇరు గ్రామాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్సై దయానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామల తాజా మాజీ సర్పంచ్లు బోయిని నారాయణ, కొండ భాగయ్య, గ్రామ పెద్దలు ముకుందరావు దేశ్పాండే, అంజా గౌడ్, బోయిని మల్లేశం, అబ్బనీ సాయిలు, మూడ నర్సింలు, రాజు, అంబయ్య, బ్రహ్మం, సాయా గౌడ్ సాయిలు, ఇరు గ్రామాల పెద్దలు యువకులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి అటవీ, రెవెన్యూ, భూముల వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. పెండింగ్ ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలని, పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, తక్షణమే కాంట్రాక్టర్ ను తొలగించి మరొక కాంట్రాక్టర్ కు నిర్మాణ భాధ్యతలు అప్పగించి త్వరగా అందుబాటులోకి తేవాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న మాడా భవన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సేవల గురించి ప్రజాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల బారిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నివేదికను కలెక్టర్ కు అందజేయాలని వైద్యులను ఆదేశించారు. డయాలసిస్ విభాగం, క్యాజువాలిటీ, జనరల్ వార్డులను పరిశీలించి రోగులను వైద్య సేవల గురించి ఆరా తీశారు. వ్యాధులు. ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రతి కుటుంబం తప్పక డ్రై డే పాటించి దోమలు వ్యాప్తి జరుగకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు.

ఆసుపత్రి వెనుక వైపు ప్రహరీ గోడ లేకపోవడంతో జంతువులు ఆసుపత్రిలో సంచరిస్తున్నాయని తెలుపగా, ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే ప్రతిపాదనలు అందచేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సముదాయాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో బాలురు, బాలికల కోసం నూతన మరుగుదొడ్ల నిర్మించాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న గదులకు తలుపులు, కిటికీలు, మరమ్మతులు చేయడానికి వెంటనే నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలికల పాఠశాలలో ముఖ కదలికల ద్వారా మాట్లాడగలిగే విద్యార్థుల నైపుణ్యతను పరీక్షించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు క్యాంపులు నిర్వహించాలి

- వసతీ గృహాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చెపట్టాలి
- మహిళా శక్తి పథకం అమలుకు పకడ్బందీ చర్యలు
- జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలు, మెడికల్ ఆఫీసర్లు,వార్డెన్లు, సంబధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విషజ్వరాలు ఎక్కువగా నమోదు అయ్యే గ్రామాలు, పట్టణాల్లో, వార్డుల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎస్సి, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనార్టీ, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం వారం రోజులకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపల్ పరిధి, పట్టణ పరిధి లలో ప్రతిరోజు ఉదయం సానిటేషన్, ఫాగింగ్, పరిశుభ్రత, విష జ్వరాల నియంత్రణపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు కేటాయించిన ప్లాంటేషన్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకం అమలుకు సంబంధిత అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిపిఓ సుబ్బారావు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఎస్ఓ మరియన్న, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక మూలాలే గురి...

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ మీదున్నారు. డెసిషన్స్ చాలా ఫాస్ట్‌గా తీసుకుంటూ ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తు న్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలంటే ముందు ప్రత్యర్థి పార్టీల ఆర్థిక మూలాలను దెబ్బతీసే ఆలోచనలో ఉన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉంది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతల వ్యవహారశైలిని చూసీ చూడనట్లు వదిలేశారు దీంతో బీఆర్ఎస్ నేతలు రెచ్చిపోయారు. పదేళ్లలో అందిన కాడికి దండుకున్నారు. వ్యాపారాలతో పాటు కంటి ముందే ఆర్థికంగా బలపడ్డారు. ఇన్నోవా కార్లతో పాటు ఫాంహౌస్ లు నిర్మించుకుని ఎంజాయ్ చేశారు. నియోజకవర్గాన్ని అడ్డాగా చేసుకని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల అండ చూసుకుని వారి ప్రధాన అనుచరులు తక్కువ సమయంలోనే కోట్లకు పడగలెత్తారు. అతి విలువైన స్థలాలను సొంతం చేసుకున్నారు. లిక్కర్ వ్యాపారంలో వాళ్లే. ఇసుక దందా చేసేది వాళ్లే. ఏచిన్న కాంట్రాక్టు అయినా తమ చేయి దాటి పోనివ్వరు. అలా తొమ్మిదేళ్ల పాటు ఆడింది ఆటగా.. పాడింది పాటగా వ్యవహరిం చారు. ఇక పరిశ్రమల నుంచి వసూళ్లు మామూలుగా చేయలేదన్న ఆరోపణలున్నాయి. ఏ చిన్న కార్యక్ర మం జరిగినా విరాళాలు సేకరించి అందులోకొంత ఖర్చుచేసి మిగిలింది జేబులో వేసుకున్నారన్న విమర్శలు జోరుగా వినిపిం చాయి. బీఆర్ఎస్ ఓటమికి అది కూడా ఒక కారణం. అయితే ఇప్పుడు నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి హైడ్రాను ముందుకు తెచ్చా రంటున్నారు. ఒకవైపు ప్రజల్లో మంచి పేరు రావడంతో పాటు మరొక వైపు వారు ఆర్థికంగా నష్టపోతారు. వచ్చే ఎన్నికల నాటికి నేతలు ఖర్చు చేయడానికి కూడా భయపడేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే హైడ్రా ను ఏర్పాటు చేసింది సదుద్దేశ్యంతోనే.చెరువులను, నాలాలను, కుంటలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూలగొట్టి హైదరాబాద్ కు భవిష్యత్ లో తాగు నీటి ఇబ్బందులు, భూగర్భ జలాల సమస్య తీరడంతో పాటు ముంపు సమస్య నుంచి కూడా జంట నగరాలు బయటపడే అవకాశాలు న్నాయి. ఇది మరో కోణం.బీఆర్ఎస్ నేతలే...ఇక బీఆర్ఎస్ నేతలే టార్గెట్ గా హైడ్రా పనిచేస్తుందన్న ఆరోపణలు న్నాయి. బీఆర్ఎస్ కు ఆర్థికంగా సహకరిస్తున్న వారి మూలాలను దెబ్బతీయాలన్న లక్ష్యంతోనే రేవంత్ దీనిని తీసుకువ చ్చారంటు న్నారు. నిజంగానే బీఆర్ఎస్ నేతలు భయపడి పోతున్నారు. ఎందుకంటే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో నిబంధనలను అతిక్రమించి గత పదేళ్లుగా ప్రభుత్వ స్థలాలను, నాలాలను, చెరువులను, కుంటలను ఆక్రమించారు. ఇక కొందరు బిల్డర్లు కూడా బీఆర్ఎస్‌కు ఆర్థికంగా అండగా నిలిచారు.వారిని దెబ్బ తీయడం ఒక లక్ష్యమైతే. మరొకటి ప్రజల్లో మంచిపేరు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న సామెతను రేవంత్ చేతల్లో నిరూపిస్తు న్నారు. చివరకు ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# మండలంలో గిరిజన ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం





- పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క

కన్నాయిగూడెం, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తుపాకులగూడెం లోని గిరిజన ప్రాథమిక పాఠశాల 2001-2002 వరకు నడిచిందని, అప్పుడు పని చేసిన ఉపాధ్యాయులు బదిలీల్లో వెళ్ళిపోతే అప్పటి నుంచి స్కూల్ క్లోజ్ చేయబడినదని తెలిపారు. ఇక్కడి పిల్లలు పక్కనే ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతునందున గ్రామస్తులు మా గ్రామంలో పాఠశాల కావాలని కోరారని అందుకే పక్కనే ఉన్న TWUPS స్కూల్ నుండి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి పాఠశాల కొనసాగిస్తున్నమని మంత్రి తెలిపారు. పాఠశాల భవనం నకు పెయింటింగ్ వేయించాలని, కిటికీలకు మెష్ ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. నూతనంగా టాయిలెట్ కట్టించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కె. సత్య పాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎం. ఈ. ఓ., తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ప్రభుత్వ విద్యారంగం

- పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ
- బెంగాల్‌లో వైద్య విద్యార్థిని హత్యాచార నిందితులను శిక్షించాలి
- బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువులపై దాడులకు ఖండన ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను



హైదరాబాద్: దేశంలో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో ఉందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జాతీయ అధ్యక్షులు విపి సాను అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగానికి నిధుల్లో కోత విధించి మరింత నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రెండు రోజులపాటు జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నిర్మాణ వర్క్‌షాప్ గురువారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విపి సాను మాట్లాడుతూ అంతర్జాతీయంగా బంగ్లాదేశ్‌లో విద్యార్థుల అవిశ్రాంత పోరాటంతో రాజకీయ అనిశ్చితి తలెత్తిందని చెప్పారు. అక్కడ తలెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని ఫాసిస్ట్ మూకలు హిందువులకు, ముస్లింలకు మధ్య తలెత్తిన సమస్యగా చూస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై దాడులను ఖండిస్తున్నట్టు చెప్పారు. అక్కడ ఇంటి రుణాలపై, చదువుల కోసం తీసుకునే రుణాలపై 20 శాతం వడ్డీ వసూలు చేసిన గ్రామీణ బ్యాంక్ వ్యవస్థాపకుడికి నోబెల్ బహుమతి దక్కిందని గుర్తు చేశారు. అతడే నేడు బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా నియమిం చడటం వెనుక సామ్రాజ్యవాద దేశాల హస్తం ఉందని విమర్శించారు. బెంగాల్‌లో వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు దేశంలో పునరావృతం చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్సీ, ఐఐఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, జవహార్ నవోదయ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సూచించారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలి : టి నాగరాజు

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,245 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, శ్రీకాంత్ వర్మ, శంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కిరణ్, వీరభద్రం, పూజా, అశోక్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమల్లోకొచ్చే వరకు ఫలితాలు నిలిపేయాలి

- క్రిమిలేయర్ లేకుంటే పేద దళిత, గిరిజనులకు న్యాయమెలా? : మంద కృష్ణ మాదిగ



హైదరాబాద్: రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను అమలు చేసేంత వరకు గ్రూప్ 1 తదితర ఉద్యోగ నియామకాల పరీక్షల ఫలితాలను నిలిపేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుత నియామకాల నుంచే వర్గీకరణను అమలు చేయాలన్నారు. ఇదే విషయంపై రెండు రోజుల్లో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్‌ను కలవనున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్ అంశంపై మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తున్న వారు పేద దళిత, గిరిజనులను న్యాయమెలా దక్కుతుందో చెప్పడం లేదని విమర్శించారు. సంపన్న దళిత, గిరిజనులకు మాత్రమే ప్రయోజనం కలిగించే విధంగా వ్యవహ రించడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీల్లో 1,108 కులాలుంటే ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లతో కేవలం 10 నుంచి 15 కులాలు మాత్రమే జనాభా కంటే ఎక్కువ లబ్ది పొందాయని చెప్పారు. వర్గీకరణ అమలైతే అన్ని కులాలు తమ జనాభా ప్రాతిపదికన లబ్ది పొందడానికి వీలు కలుగుతుందని చెప్పారు. గతంలో వర్గీకరణ అమలు అనుభవం ఇదేనని వివరించారు. వర్గీకరణకు సమాజం, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, కమిషన్లు, న్యాయవ్యవస్థ మద్దతుగా నిలిచాయనీ, సమాజానికి ఎమ్మార్పీఎస్ సామాజిక బాధ్యతగా అనేక పోరాటాల ద్వారా కృతజ్ఞతలు తెలిపిందని గుర్తుచేశారు. వర్గీకరణను వ్యతిరేకిస్తున్న కొంత మంది తాము సమాజం నుంచి ఒంటరవుతున్నామన్న సోయి కూడా లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తాను ఏ పార్టీలో చేరబోనని మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అణగారిన వర్గాల తరపున మాట్లాడే పరిస్థితి లేనప్పుడు చట్టసభల్లో వెళ్లి చేసేదేముంటుందని ప్రశ్నించారు. తాను స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఉన్నప్పుడు మాత్రమే తన వర్గాల తరపున మాట్లాడగలుగుతానని చెప్పారు.

# కారుణ్య నియామకాలు చేపట్టాలి


- చనిపోయిన కుటుంబాల పిల్లల విజ్ఞప్తి
- సీఎం దృష్టికి తీసుకెళ్తాం : టీఎన్జీవో నేతల హామీ



హైదరాబాద్: రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జిల్లా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల పిల్లలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లును గురువారం హైదరాబాద్‌లో పలు కుటుంబాలకు చెందిన పిల్లలు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాల ద్వారా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలను కల్పించాలని కోరుతూ 2016 నుంచి దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉద్యోగాలు రాలేదని పేర్కొన్నారు. తాము డిగ్రీ, పీజీ చదువులు పూర్తి చేసుకుని ఎనిమిదేండ్లుగా కుటుంబాలకు భారంగా బతకులీడుస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జిల్లా పరిషత్ వివిధ కార్యాలయాల్లో కారుణ్య నియామకాలకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును 61 ఏండ్లకు పెంచడం, వీఆర్వో ఉద్యోగాలను రద్దుచేసి వారిని ఇతర శాఖల్లో గత ప్రభుత్వం విలీనంతోపాటు సర్దుబాటు చేసిందని వివరించారు. దీంతో అన్ని శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఖాళీలు నిండిపోయాయని తెలిపారు. కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న తమలాంటి వారికి తీవ్ర ఇబ్బంది కలిగిందని పేర్కొన్నారు. అందువల్ల గత ప్రభుత్వం 2023, జులై 20న జీవోనెంబర్ 79 ద్వారా ఆఫీసు సబార్డినేట్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసిందని వివరించారు. ఆ పోస్టుల నియామక బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించిందని తెలిపారు. అన్ని శాఖల్లో కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉద్యోగాలను కల్పించారనీ, కేవలం జిల్లా పరిషత్‌లలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రం ఇప్పటివరకు నోడల్ అధికారిగా ఉన్న జిల్లా పరిషత్ సీఈవో ఉండడం వల్ల ఉద్యోగాలు దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ 79 జీవో ఆధారంగా ఇతర శాఖల్లో అభ్యర్థులను సూపర్ న్యూమరరీ పోస్టులను కల్పించినట్టు జిల్లా పరిషత్ వారికి కూడా ఈ విధానం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని సూచించారు. అందుకు సంబంధించిన దస్త్రం సిద్ధమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉందని తెలిపారు. ఈ విషయంలో టీఎన్జీవో నాయకులు చొరవ తీసుకుని జిల్లా పరిషత్‌లలో ఎనిమిదేండ్లుగా కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల చెందిన తమకు ఉద్యోగాలు కల్పించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల నిర్లక్ష్యం తో విద్యార్థికి కంటిచూపుకు దూరం

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- బి వి ఏం రాష్ట్ర కార్యదర్శి విట్టల్




కామారెడ్డి: తాడువాయి మండలంలోని నందివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి కంటి చూపుకు దూరమయ్యాడనీ అట్టి ఉపాధ్యాయులపై తగిన చర్య తీసుకోవాలని బివియం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందివాడ లోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న శరత్ అనే విద్యార్థికి గత వారం కృష్ణాష్టమి సందర్భంగా మరో విద్యార్థి ఉట్టి కొట్టబోతుండగా ఆ కట్టె కట్టే వచ్చి శరత్ అనే విద్యార్థి కంటిలోకి వెళ్లడం జరిగిందన్నారు. దీంతో అతని కంటి చూపు పోవడంతో అతని తల్లిదండ్రులు హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారనీ, కృష్ణాష్టమి జయంతి సందర్భం గా పాఠశాలలో ఉత్సవాలు నిర్వహిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వనందున ఈ ఘటన జరిగిందని అలాంటి ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం భారతీయ విద్యార్థి మోర్చా సదరు పాఠశాలను సందర్శించి వివరాలను సేకరించమన్నారు. ఈ ఘటన విషయంలో ఉన్నత పాఠశాల అధికారుల నిర్లక్ష్యం ఉందని స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

# గోశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గోశాల ప్రాంతాన్ని శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్, మున్సిపల్ సిబ్బంది అధికారులతో సందర్శించారు. నాగారం గుట్ట మీద నుండి వచ్చే వర్షపునీరు మార్గమధ్యలో గోశాల మీదుగా ప్రవహిస్తుంది, అక్కడక్కడ వర్షపు నీరు నిలుస్తుంది. వర్షం మీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో, సరియైన డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక తయారు చేసి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సోలోమాన్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభుదాస్, సమీప మల్లారం తండ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జియో కస్టమర్లకు బంపర్ ఆఫర్

## 100 జీబీ క్లౌడ్ స్టోరేజ్

ముంబై: రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ జియో యూజర్స్‌కి గుడ్ న్యూస్ చెప్పారు. 47వ వార్షికోత్సవం సందర్భంగా జియో ఏఐ క్లౌడ్ వెల్కం ఆఫర్ ప్రకటించారు. జియో వినియోగదారులకు ఇకపై ఏఐ సేవల్ని మరింత చేరువ చేస్తున్నట్టు వెల్లడించారు. ఇందులో భాగంగా జియో వినియోగదారులందరికీ ఉచితంగా 100ఉః క్లౌడ్ స్టోరేజ్ ఇస్తామని తెలిపారు. ఫోన్‌లోని డేటాని ఈ స్టోరేజ్‌లో చాలా సేఫ్‌గా స్టోర్ చేసుకోవచ్చు. ఫొటోలు, వీడియోలు, ముఖ్యమైన డాక్యుమెంట్స్‌ని అందులో భద్రపరుచుకునేందుకు వీలుంటుంది. జియో యూజర్స్‌కి డిజిటల్ ఎక్స్‌పీరియెన్స్‌ని ఇంకాస్త ఎక్కువగా అందించేందుకు ఈ ఆఫర్ ప్రకటించినట్టు ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఈ ఏడాది దీపావళి నుంచి ఈ ఆఫర్ అందుబాటులోకి రానుంది. "ఈ మధ్య కాలంలో ఏఐ టెక్నాలజీ వినియోగం పెరుగుతోంది. ఈ టెక్నాలజీ అందరికీ చేరువ కావాలన్నదే మా ఆకాంక్ష. అందుకే జియో ఏఐ క్లౌడ్ వెల్‌కమ్ ఆఫర్‌ని ప్రకటిస్తున్నాం. అందరికీ క్లౌడ్ స్టోరేజ్‌ని అందుబాటులోకి తీసుకు రావాలని భావించాం. ఈ ఆఫర్‌లో భాగంగా జియో వినియోగదారులకు 100ఉః ఉచిత క్లౌడ్ స్టోరేజ్ వస్తుంది. వాళ్ల ఫోన్‌లలోని ముఖ్యమైన ఫొటోలు, వీడియోలతో పాటు ఇతరత్రా డేటా అంతా అందులో భద్రపరుచుకోవచ్చు" ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ని పూర్తి స్థాయిలో అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఇందుకోసం జియో ప్రత్యేకంగా టూల్స్‌ని, ప్లాట్‌ఫామ్స్‌ని రూపొందిస్తున్నట్టు వివరించారు. దీనికి జియో బ్రెయిన్ అనే పేరు కూడా పెట్టినట్టు తెలిపారు. జియోలో ఏఐ సర్వీస్‌లను వినియోగించుకునేందుకు ఈ జియో బ్రెయిన్ ఉపయోగపడుతుందని అన్నారు. జియోలోనే కాకుండా రిలయన్స్ పరిధిలోని అన్ని సంస్థల్లోనూ దీన్ని వినియోగించాలని భావిస్తున్నట్టు చెప్పారు ముకేశ్ అంబానీ. అందుబాటు ధరలోనే ఏఐ సేవలను అందరికీ చేరువ చేయాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆకాశ్ అంబానీ కూడా కొన్ని కీలక ఆఫర్‌లు ప్రకటించారు. జీయో ఫోన్ కాల్ ఏఐ అనే ఫీచర్‌ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఫీచర్ ఎనేబుల్ చేస్తే ఫోన్ కాల్స్ ఆటోమెటిక్‌గా రికార్డ్ అవుతాయి. అన్నీ స్టోరేజ్‌లో స్టోర్ అవుతాయి. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే...ఈ కన్వర్జేషన్‌ని పూర్తిగా టెక్స్ట్ ఫార్మాట్‌లోకి మార్చి చూపిస్తుంది. ఇదే సమయంలో జియో టీవీ ప్లస్ నీ లాంఛ్ చేశారు. ఇందులో లైవ్ టీవీతో పాటు యాప్స్, రకరకాల షోస్ అందుబాటులో ఉంటాయి. 860 లైవ్ టీవీ ఛానెల్స్‌తో సహా అమెజనా ప్రైమ్ వీడియో, డిస్నీ హాట్‌స్టార్ యాప్స్‌నీ యాక్సెస్ చేయొచ్చు.

# బ్రేకప్ చెప్పినా...వదలని ఉన్మాది

హైదరాబాద్: హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. యువతిని ఓ యువకుడు కత్తితో పొడిచి చంపాడు.. అయితే.. ఆమెను చంపింది మాజీ ప్రియుడేనని పోలీసులు తెలిపారు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్ పల్లి తండాలో చోటుచేసుకుంది.. అర్ధరాత్రి ప్రియురాలిపై కత్తితో దాడి చేసి ప్రియుడు పరారయ్యాడు.. ఈ క్రమంలో.. అడ్డుకోబోయిన మరో ముగ్గురు యువతులకు కూడా గాయాలయ్యాయి.. ప్రేమించిన యువతి బ్రేకప్ చెప్పింది.. అయినా.. ఆమెను పెళ్లి చేసుకోవాలంటూ వెంటపడిన యువకుడు ఆమెను చంపి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక బీదర్కు చెందిన రాకేశ్ అనే వ్యక్తి మాదాపూర్లోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్నాడు. అతనికి నల్లగండ్లలో బ్యూటీషియన్గా పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ వెస్ట్కు చెందిన దీపన తమాంగ్ అలియాస్ గ్రీష్మ (25) అనే యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. అయితే.. దీపన తమాంగ్ తన స్నేహితులతో కలిసి గచ్చిబౌలి గోపన్నపల్లి తండాలో నివాసం ఉంటుంది. అయితే.. వారిద్దరి మధ్య ఏవో మనస్పర్థలు ఏర్పడ్డాయి.. దీంతో రాకేశ్కు దీపన బ్రేకప్ చెప్పింది. అయినా రాకేశ్.. పెళ్లి చేసుకోవాలంటూ ఆమె వెంట పడుతూ వేధించేవాడు..ఈ క్రమంలోనే బుధవారం రాత్రి దీపన ఇంటికి వెళ్లిన రాకేశ్.. తనను పెళ్లి చేసుకోవాలంటూ వేధించాడు.. యువతి నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన రాకేశ్ కూరగాయలు కోసే కత్తితో ఆమెపై దాడి చేశాడు.. ఈ క్రమంలో అతడిని అడ్డుకోవడానికి దీపన ముగ్గురు స్నేహితులు ప్రయత్నించగా వారిపై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో దీపన అక్కడికక్కడే మృతిచెందగా.. దాడిని అడ్డుకున్న ముగ్గురు యువతులకు గాయాలయ్యాయి. వారిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**చివరకు ఆత్మహత్యాయత్నం..**

అయితే.. యువతిపై దాడి అనంతరం రాకేశ్ కనకమామిడి వద్ద కరెంట్ స్తంభం ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన స్థానికులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. విద్యుదాఘాతంతో గాయపడిన రాకేశ్‌కు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# దుర్గం చెరువు... ఆక్రమణదారులకు నోటీసులు

## నెల రోజుల్లోగా ఖాళీ చేయాలని అల్టిమేటం

హైదరాబాద్: చెరువు భూముల ఆక్రమణలపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అక్రమణలకు పాల్పడ్డవారు ఎంతటి వారైనా వదలడం లేదు. తాజాగా.. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి కూడా కూల్చివేత నోటీసులు అంటించారు. ఈ ఇష్యూ ఇప్పుడు టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారింది. హైదరాబాద్ నగరంలోని దుర్గంచెరువు చుట్టూ అక్రమ కట్టడాలు ఎన్నో వెలిశాయి. అక్రమ నిర్మాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు, కార్యాలయంతో సహా పలు ప్రముఖ నిర్మాణాలకు అధికారులు నోటీసులు ఇచ్చారు. వాటిని 30 రోజుల్లోగా తొలగించాలని నోటీసులు అంటించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. చెరువుకు ఆనుకుని ఉన్న నెక్టార్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద ఈ నోటీసులు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని నిర్ణీత గడువులోగా స్వచ్ఛందంగా కూల్చివేయాలని ఆదేశించారు. లేదంటే అధికారులే కూల్చివేతలు చేపడతారని హెచ్చరించారు.కాగా హైడ్రా నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్‌సొసైటీలో నివాసాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు సమయంలో ఎఫ్‌టీఎల్‌లో ఉందనే సమాచారం లేదని.. ఆ పరిధిలో ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.నగరం నడిబొడ్డున ఉన్న దుర్గంచెరువు,



తీగలవంతెన హైదరాబాద్‌కి ఐకాన్‌గా మారిపోయింది. ఒకప్పుడు 100 ఎకరాల విస్తీర్ణంలో దుర్గం చెరువు ఉండేది. ప్రస్తుతం అది కాస్తా 84 ఎకరాలకు పరిమితమైంది. దాదాపు 16 ఎకరాలకు పైనే కబ్జాకు గురైంది. పదేళ్ల కిందట ఈ ఏరియాను నాన్–డెవలప్‌మెంట్ జోన్‌గా గుర్తించారు.

అయితే దానికి సంబంధించి ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో క్రమంగా విస్తీర్ణం తగ్గిపోతోంది. దుర్గం చెరువు చుట్టూ ఎన్నో విలాసవంతమైన విల్లాలు వెలిశాయి. రాజకీయ నాయకులు, ఇంజినీర్లు, రిటైర్డ్ బ్యూరోక్రాట్‌లు, ఎంతోమంది ఉన్నత స్థాయి వ్యక్తులు ఈ చెరువు చుట్టూ.. ఆక్రమణకు గురైన ప్రాంతాల్లో నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. వారిలో చాలామందికి అధికారులు తాజాగా నోటీసులు ఇచ్చారు. ఆ ఆక్రమణలను తొలగిస్తే.. కబ్జాకు గురైన దుర్గం చెరువుకు పునర్వైభవం వస్తుందని స్థానికులు చెబుతున్నారు.

# మాకు న్యాయం చేయండి

**- పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు**

**- తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారు**

**- అన్ని హక్కులు ఉన్న నా భూమికి రక్షణ కల్పించాలి**

**- స్థానికేతరుల దాడులపై చర్యలు తీసుకోవాలి**

**- మీడియా సమావేశంలో భూ యజమాని వేజళ్ల సురేష్ కుమార్**

ఖమ్మం : తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజళ్ల సురేష్ కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్థానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెజళ్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ.. తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వే నెం. 148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వే నెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్దంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ. 30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూ దాన్ ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్థానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు నా వాహనాన్ని ధ్వంసం చేశారని చట్ట ప్రకారంగా ఆ భూమిపై అన్ని హక్కులు తనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో రద్దయినా భూదాన్ ట్రస్టు బోర్డు పేరుతో ఫోర్జరీ పట్టాలు సృష్టించి పేదల మాటున లక్షలు దోచుకునే కొందరు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అధికారులు పూర్తి విచారణ చేసి తన భూమికి రక్షణ కల్పించాలని తనపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయస్థాన పరంగా భూమిపై అన్ని హక్కులు నాకే ఉన్నట్లు తీర్పునిచ్చారని ఈ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని తక్షణం నా పట్టా భూమిలో వేసిన గుడిసెలను తొలగించి నాకు న్యాయం చేయాలని సురేష్కు మార్ కోరారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ పేరుతో భూములు కొల్లగొడుతున్నారు

హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రుణమాఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబట్టారు. రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని పేర్కొన్నారు. రుణమాఫీ చేయని పెద్ద గజదొంగ రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. దేవుళ్లని మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డిద పేర్కొన్నారు. రుణమాఫీ ఇంకా కానేలేదని మంత్రులు చెబుతుండగా.. రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీకి వెళ్లి రైతులందరికీ రుణమాఫీ చేశామని రాహుల్ గాంధీకి చెబుతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే తాను ఆహ్వానించి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గానికి తీసుకెళ్లి రుణమాఫీ అందరికి జరగలేదని నిరూపిస్తానని సవాల్ చేశారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలని తాను సవాల్ చేసినట్టు మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు.కానీ, ఇంకా రైతులందరికీ రుణమాఫీ కాలేదని, వాస్తవం ఇలా ఉండగా రేవంత్ రెడ్డి మాత్రం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షపాత పార్టీ అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని వివరించారు. రైతుల పక్షాన నిలిచిన పార్టీ తమదేనని, రైతులు ఢిల్లీలో ధర్నా చేసినప్పుడూ తమ పార్టీ బాసటగా నిలిచిందని గుర్తు చేశారు.ఇక హైడ్రా గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతల సర్కారు అని హరీశ్ రావు విమర్శించారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రజల విశ్వాసాన్ని కూల్చివేసిన చరిత్ర రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. బుద్ధ భవన్ ఆఫీస్ హుస్సేన్ సాగర్ నాలా కింద ఉన్నదని, మరి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుద్ధ భవన్‌ను ఎందుకు కూలగొట్టడం లేదని ప్రశ్నించారు. ముందు బుద్ధ భవన్ కూల్చి మిగిలిన వాటిని కూల్చాలని, మరి ఐ మాక్స్, లుంబిని పార్క్, బోట్స్ క్లబ్‌ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ముందు వాటిని కూల్చకుండా తమ పార్టీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆఫీసు కూలగొడతా మనడం సరికాదని అభిప్రాయపడ్డారు.వాల్మీకీ స్కామ్ జరిగిందని హరీశ్ రావు పేర్కొంటూ.. కర్ణాటక ప్రభుత్వ ఖజానా నుంచి నేరుగా గోల్డ్ షాపులకు, కార్ల అకౌంట్స్‌కు డబ్బులు వెళ్లాయని తెలిపారు. 9 కంపెనీలకు డబ్బులు వచ్చినట్టు అన్ని చూపించామని, వాల్మీకి స్కామ్‌ను ఇంత వరకు ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఖండించలేదని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయని, అందుకే బీజేపీ కూడా నోరెత్తడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే వాల్మీకి స్కామ్‌లో ఈడీ విచారణ చేపట్టాలని, ఈ స్కామ్‌లో రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలోనూ పెద్ద ఎత్తున కుంభకోణాలు జరుగుతున్నాయని, సివిల్ సప్లయ్‌లో కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు.ఇక రేవంత్ రెడ్డి కొత్తగా నాలుగో సిటీ అని పాట పాడుతున్నారని, ఈ పేరు మీద ప్రభుత్వ భూములు కొల్లగొట్టే పనిలో ఉన్నారని హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కందుకూరు గ్రామంలో 385 ఎకరాలు, తుక్కుగూడలో 25 ఎకరాల భూమిని కొల్లగొడుతున్నారన్నారు. ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వ పెద్దలుగా చెలామణి అవుతున్న సీఎం రేవంత్ రెడ్డి తమ్ముళ్ల పీఏల పేరు మీద భూములు చెలామణి అవుతున్నాయని ఆరోపించారు. త్వరలోనే అన్ని వివరాలను తాను బట్టబయలు చేయబోతున్నట్టు తెలిపారు.

# పాతబస్తీ, సల్కం చెరువులో అక్రమణ కూల్చాకే...మిగతావి కూల్చాలి

**- చెరువుల ఆక్రమణలను కూల్చడాన్ని బీజేపీ స్వాగతిస్తుంది...**

**- సల్కం చెరువులో ఒవైసీ భవనాలకు కావాలనే సమయం ఇస్తున్నారు**

**- అయితే ఒకవర్గం వారినే టార్గెట్ చేసి, మిగతా వారిని సేవ్ చేస్తున్నారు.**

**- బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ వ్యవహారం పని తక్కువ పబ్లిసిటీ ఎక్కువ అన్న చందంగా ఉందని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జనరల్ గా పొలిటీషియన్లు తక్కువ పని చేసి ఎక్కువ పబ్లిసిటీ కోరుకుంటారు. కానీ పొలిటీషియన్లను మించి పబ్లిసిటీ కోరుకుంటున్నారు ఏవీ రంగనాథ్. ఐపిఎస్ అధికారులు వారి వృత్తిలో భాగంగా అవసరమైతనే మీడియాతో మాట్లాడాలి. కానీ రంగనాథ్ తన ఇమేజ్ ప్రమోషన్ కోసం అదే పనిగా ఇంటర్వ్యూలు ఇచ్చుకుంటున్నారు. సరే హైడ్రా సంస్థ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇంటర్వ్యూలు ఇస్తే ఫర్వాలేదు. కానీ ఇంటర్వ్యూల్లో నన్ను ఉద్దేశించి మాట్లాడడమే కరెక్టు కాదని అన్నారు.

రంగనాథ్ పోలీసు అధికారి అనుకుంటున్నారా ... పొలిటీషియన్ అనుకుంటున్నారా ... ఆయన నన్ను విమర్శించాలనుకుంటే కాకీ డ్రెస్ విప్పేసి ఖద్దరు బట్టలు వేసుకోవచ్చు. కానీ కాకీ డ్రెసులో ఉండి నా లాంటి సీనియర్ పొలిటీషియన్ను కామెంట్ చేయడం సరికాదు. ఇది పోలీస్ సర్వీసు కండక్ట్ రూల్స్ విరుద్ధమనే అనుకుంటున్నారు.

గతంలో సిఎం కేసిఆర్ కూడా ఇలాగే సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామా రెడ్డికి మల్లన్నసాగర్ ప్రాజెక్టు విషయంలో రైతుల నుంచి భూసేకరణ చేయిస్తే ఎమ్మెల్సీ ఇస్తానని ఆఫర్ ఇచ్చారు. ఆ మేరకు ఆయనను కేసిఆర్ ఎమ్మెల్సీని చేసాను. ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి కూడా కేసిఆర్ బాటలోనే నడుస్తున్నారు. రంగనాథ్ కు ఎమ్మెల్సీనో, ఎంపీనో ఆఫర్ ఇచ్చారు. అందుకోసమే రంగనాథ్ ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా వ్యవహరిస్తున్నారు

హైడ్రా కమిషనరుగా రంగనాథ్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఏ రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించిన అక్రమ కట్టడాలున్నా వాటిపై చర్యలు తీసుకోవాలి. నేను మజ్లిస్ పార్టీ నేతలకు సంబంధించి సల్కం చెరువులోని అక్రమ నిర్మాణాన్ని ఎప్పుడు కూల్చివేస్తారని ప్రశ్నించాను. అలాగే పాతబస్తీలోని బార్కాస్లో గుర్రం చెరువు, పాతబస్తీ శివారులోని జల్పల్లి పెద్ద చెరువు, రాజేంద్ర నగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ఊరచెరువు శిఖం, బఫర్ జోన్ ప్రాంతాలు పూర్తిగా కబ్జాకు గురయ్యాయి. మరి పాతబస్తీలోని చెరువుల పరిరక్షణ హైడ్రాకు, కాంగ్రెస్ సర్కారుకు పట్టదా ... అని ప్రశ్నించాను. కమిషనరుగా చాతనైతే వాటిపై స్పందించకుండా రాజకీయ కామెంట్లు చేయడమేంటని అన్నారు.

సల్కం చెరువులోని ఓవైసీ భవనాల్లో విద్యా సంస్థలున్నాయని, అకడమిక్ ఇయర్ పూర్తయ్యాక వాటిని కూల్చేస్తామంటున్నారు కదా, ఇదే ఫార్ములా ఇతర విద్యాసంస్థలకు ఎందుకు వర్తించదు. అంటే హైడ్రా హిందువులపై ప్రయోగించడానికేనా ... ముస్లింలపై ప్రయోగించడానికి కాదా .... కాంగ్రెస్ సర్కారు, సిఎం రేవంత్ రెడ్డి .. హైడ్రాను కేవలం హిందువుల నిర్మాణాలనే కూల్చమని చెప్పారా ... ముస్లింల అక్రమ నిర్మాణాలను వదిలేయమని చెప్పారా ... దీనిపై దమ్ముంటే సిఎం రేవంత్ రెడ్డినే స్పందించాలి. నేను నేరుగా సిఎం రేవంత్ రెడ్డికే సవాల్ విసురుతున్నాను. ముఖ్యమంత్రికి దమ్ముంటే హైడ్రాను పాతబస్తీలో ఆక్రమణలకు గురయిన చెరువులను పరిరక్షించాల్సిందిగా ఆదేశించండి. దమ్ముంటే రండి సిఎం రేవంత్ రెడ్డి గారు ? బుల్డోజర్లతో పాతబస్తీకి వెళ్దాం. అక్కడ ఎన్ని చెరువులను ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలున్నాయో మీకు చూపిస్తాను.= హైడ్రాకు కూడా నేను సవాల్ విసురుతున్నాను. ఇప్పటి వరకు మీరు చేపట్టిన కూల్చివేతల్లో పాతబస్తీలోని కట్టడాలు ఎన్ని ఉన్నాయో చెప్పాలి. పాతబస్తీలో ఎన్ని చెరువులు ఉన్నాయి. వాటిలో ఎన్నింటి పరిధిలో అక్రమ నిర్మాణాలున్నాయి. అందులో హైడ్రా కూల్చిన నిర్మాణాలు ఎన్ని, ఇప్పటి వరకు ఎన్ని అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చారు. హైడ్రా కమిషనరుకు, సిఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే గత 30 ఏళ్లుగా హైదరాబాద్ పాతబస్తీలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలను పరిరక్షించాలి. అందులో వెలిసిన అక్రమ కట్టడాలనే తక్షణమే కూల్చివేయాలి. పాతబస్తీలో కూల్చివేతలు ముగిసాకే మిగిలిన కట్టడాల తెరువు వెళ్లాలని అయన అన్నారు.

# కోటి విలువ చేసే డీసీఎంఎస్ బ్యాంకు స్థలంలో అక్రమ నిర్మాణాలు

**- రెచ్చిపోతున్న రియల్ మాఫియా....**

**- బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో.... ముగ్గురిపై కేసు నమోదు**

ఖమ్మం: హైడ్రా... ఇప్పుడు ఈ మాట వింటుంటేనే ఆక్రమణదారులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంటే.. ఖమ్మం జిల్లా మధిరలో మాత్రం కబ్జాదారులు మాకేంటిలే అంటూ రెచ్చిపోతున్నారు. ఆక్రమణదారులు సుమారు కోటి రూపాయల విలువ చేసే డిసిఎంఎస్ బ్యాంకు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లా మధిరలోని వైయస్సార్ సెంటర్లో డిసిఎంఎస్ బ్యాంకు స్థలం ఉంది.ఆ స్థలంలో గతంలో రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మించేదాకా తాత్కాలికంగా అందులో రూరల్ పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు నిర్వహించారు .ఇటీవల రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయి పోలీసులు కొత్త పోలీస్ స్టేషన్ లోకి వెళ్లిపోయారు .దీంతో అక్రమార్కులకు ఆ స్థలంపై కన్ను పడింది.ఏకంగా డీసీఎంఎస్ బ్యాంకు స్థలాన్ని ఆక్రమించి అక్రమ పట్టపగలే నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా మూడు మూడు షాపులు కడుతున్నారు. దీంతో డిసిఎంఎస్ బ్యాంక్ బిజినెస్ మేనేజర్ సందీప్ కుమార్ మధిరలో బ్యాంక్ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ ఆక్రమణదారుడుకి ఫోన్ చేశాడు. ఫోన్ లోనే ఆక్రమణదారుడు బ్యాంక్ మేనేజర్ కు 30లక్షలు ఇచ్చాను అంటూ బెదిరించాడు.దీంతో బ్యాంకు మేనేజర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆక్రమణదారులైన ముగ్గురిపై ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గతంలో ఆక్రమణదారుల్లో ఒకరు మధిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ఏకంగా తన భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడన్న ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తున్నది.

# తెలంగాణలో రేడియల్ రోడ్స్

హైదరాబాద్: ఔటర్, రీజినల్ రింగ్ రోడ్లను లింక్ చేసేందుకు 50 రేడియల్ రోడ్లను నిర్మించాలని ఇటీవల ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ మేరకు రోడ్లు, భవనాలు శాఖ, పురపాలక, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా ఈ రోడ్లను నిర్మించాలని ఆదేశించింది. ఈ రోడ్ల డీపీఆర్ కూడా నోడల్ ఏజెన్సీగా హెచ్‌ఎండీఏకు అప్పగించినట్లు తెలిసింది. ఈ రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 2,500 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలకు రేడియల్ రోడ్లు సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్, ఆమనగల్లు, యాచారం, కందుకూరు, షాద్‌నగర్, చేవెళ్ల, కంది ప్రాంతాలకు అనుసంధానంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ లింక్ కోసం నిర్మించనున్న రేడియల్ రోడ్ల కోసం సాధ్యమైనంత వరకు అన్నదాతల భూములను సేకరించవద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించినట్లు తెలిసింది. ప్రభుత్వ, అటవీ భూములకే ప్రయారిటీ ఇవ్వాలని, అలాంటివి అందుబాటులో లేనిచోట రైతుల నుంచి భూమి సేకరించాలని చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర, హైదరాబాద్ అభివృద్ధి పేరుతో అన్నదాతల ఆస్తులను పణంగా పెట్టొద్దని చెప్పినట్లు తెలిసింది. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు ఇదే విషయమై స్పష్టమైన ఆదేశాలు చేసినట్లు సమాచారం. ఆ మేరకే అధికారులు సైతం అలైన్‌మెంట్ రూపకల్పనపై దృష్టి సారించినట్లు తెలిసింది. సీఎం సూచన మేరకు దాదాపు నాలుగు అలైన్మెంట్ డిజైన్లు రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించినట్లుగా టాక్ వినిపిస్తోంది. దీంతో హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ అటవీ, ప్రభుత్వ భూములున్నాయో ఆర్ అండ్ బీ అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

# హైడ్రాకు స్పెషల్ పవర్స్..

హైదరాబాద్: అభివృద్ధి జరగాలంటే కేవలం మనిషులే బాగుపడితే సరిపోదు. చుట్టూ ఉన్న ప్రకృతిని కాపాడుకుంటూ వెళ్లాలి. దాన్ని పట్టించుకోకపోతే ప్రకృతి రిటర్న్ గిఫ్ట్ ఏదో ఒక రూపంలో కచ్చితంగా ఇచ్చి తీరుతుంది. ఇటీవలి కాలంలో రెగ్యులర్ గా చూస్తున్న కరువు, వరదలు, భూతాపమే ఇందుకు ఉదాహరణ. సహజ వనరులు బాగుండాలి. అప్పుడే అందరం బాగుంటాం అన్నది గతంలో ఏ ప్రభుత్వాలూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ప్రకృతి వనరులను కాపాడడానికి ఏకంగా హైడ్రా అన్న వ్యవస్థ సీఎం రేవంత్ ఆలోచనల నుంచి తొలిసారిగా వచ్చింది. జనం స్పందన కూడా అంతకు మించి వస్తోంది. కంప్లైంట్స్ రోజురోజుకూ పెరుగుతుండడంతో హైడ్రా పోలీస్ స్టేషన్, త్వరలోనే చట్టం కూడా తెచ్చే ఛాన్స్ కనిపిస్తోంది.అవును హైడ్రాకు హైపవర్స్ రాబోతున్నాయి. పెద్ద లక్ష్యంతో మొదలైన ఈ వ్యవస్థకు ఇప్పుడు బలం విపరీతంగా పెరిగింది. జనం నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. బడాబాబులు షేక్ అయ్యేలా సీన్ మారింది. ఎవరు అడ్డొచ్చినా వినే పరిస్థితిలో హైడ్రా బుల్డోజర్ లేదు. నోటీసులు ఇవ్వడం పాత పద్ధతి, అక్రమమని తేలితే చాలు కూల్చడమే హైడ్రా పని. అవును ఇలాంటి వ్యవస్థ ఇదే తొలిసారి. పార్టీలకు అతీతంగా పవర్ చూపిస్తోంది. సాధారణంగా అధికారంలో ఉన్న వారైతే ఒకలా ట్రీట్ మెంట్, ప్రత్యర్థి పార్టీలైతే మరోలా ట్రీట్ మెంట్ ఉంటుంది. దీంతో ఒకర్ని వదిలేసి ఇంకొకరిపై చర్యలు తీసుకుంటే అసలు లక్ష్యమే నీరుగారిపోతుంది. గతంలో ఇలా పర్యావరణ పరిక్షణ కోసం, జల వనరుల సంరక్షణ కోసం వ్యవస్థలు ఏర్పాటైనా ఆశించిన లక్ష్యం నెరవేరలేదు. సో ఇప్పుడు కథ మార్చాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. అన్నిటి మాదిరిగానే హైడ్రాను పెడితే ఎలాంటి ఉపయోగం లేదని ముందుగానే డిసైడ్ అయ్యారు. అందుకే కాస్త కఠినంగా ఉండైనా సరే అనుకున్న లక్ష్యం దిశగా హైడ్రాను నడిపిస్తున్నారు. మిత్రులైనా, ప్రత్యర్థి పార్టీల నేతలైనా ఒకటే ట్రీట్ మెంట్ ఉంటోంది.కాబట్టి ఇప్పుడు హైడ్రాకు పని చాలా పెరిగింది. మొదట్లో ఒకట్రెండు ఫిర్యాదుల నుంచి ఆ తర్వాత పదుల సంఖ్యలోకి పెరిగాయి. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వందలాది కంప్లైంట్స్ వస్తున్నాయి. వాటిలో ప్రాధాన్యతా క్రమంలో హైడ్రా డీల్ చేస్తోంది. చెరువును చెరపట్టిన వారి భరతం పడుతోంది. హైడ్రా బుల్డోజర్ సిటీలో ఏ మూలకైనా వెళ్లేలా ఈ సంస్థకు ఇకపై సరికొత్త పవర్స్ రాబోతున్నాయి. అనుకుంటే ఏదైనా చేసేలా అధికారాలు రాబోతున్నాయి. ఇప్పటిదాకా ఎఫ్టీఎల్ పరిధిలోని నిర్మాణాలను కూలుస్తూ ఆక్రమణదారులకు దడ పుట్టిస్తున్న హైడ్రా.. ఇలాంటి వాటికి పర్మిషన్లు ఇచ్చిన అధికారులైనా నజర్ పెట్టింది. అంతర్గతంగా విజిలెన్స్ విచారణ కూడా కొనసాగుతోంది. సో కథ చాలా దూరం వెళ్లేలా కనిపిస్తోంది.ప్రస్తుతం బుద్ధభవన్‌లోని ఆఫీసులో హైడ్రా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. చెరువుల ఆక్రమణలపై పెద్దసంఖ్యలో వస్తున్న ఫిర్యాదులను పరిశీలించేందుకు ఇప్పటికే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన హైడ్రా, ఆ పోలీస్ స్టేషన్‌ను బుద్ధభవన్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇప్పటికే డిప్యుటేషన్‌పై 259 మంది పోలీసు సిబ్బందిని కోరగా, ఆ సంఖ్య మరింతగా పెరుగుతుందంటున్నారు. మరోవైపు ఇప్పటివరకు కూల్చివేతలకు సంబంధించి ఆక్రమణదారులపై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో హైడ్రా కేసులు నమోదు చేసేందుకు రెడీ అయింది. అలాగే అక్రమ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు ఇచ్చిన అధికారులపైనా అంతర్గతంగా విజిలెన్స్ విచారణ కొనసాగిస్తోంది. హైడ్రా ఆఫీసుకు అన్ని పార్టీల నుంచి తాకిడి రోజురోజుకు పెరుగుతోంది.మొదట పదుల సంఖ్యలో వచ్చిన కంప్లైంట్స్ కాస్తా హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి పెరుగుతున్నాయి. వాటన్నింటిని స్వీకరిస్తున్న సిబ్బంది, ఆ వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్తున్నారు. అందులో వేగంగా చర్యలు తీసుకోవాల్సిన వాటిపై రంగనాథ్ ఫోకస్ పెడుతున్నారు. అన్ని కోణాల్లో పరిశీలించాకే రంగంలోకి దిగుతున్నారు. మరోవైపు కంప్లైంట్స్ ఇచ్చే వారి సంఖ్య పెరగడంతో హైడ్రా ఆఫీస్ దగ్గర పోలీసుల బందోబస్తు పెంచారు. సో జనం నుంచి ఊహించనంతగా రెస్పాన్స్ వస్తుండడంతో హైడ్రా బుల్డోజర్ స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే హైడ్రా చట్టం కూడా తెచ్చేలా రెడీ అవుతోంది ప్రభుత్వం. హైడ్రా పోలీస్ స్టేషన్స్ ఏర్పాటు చేశాక.. ప్రజలు నేరుగా అక్కడికే వెళ్లి అక్రమ నిర్మాణాలపై కంప్లైంట్స్ ఇచ్చేలా ఏర్పాటు చేయబోతున్నారు.నిజానికి చెరువుల ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఉండకూడదు. కానీ జరిగిపోయాయి. ఎందుకంటే అక్రమంగా పర్మిషన్లు ఇవ్వడం, తప్పుడు సర్వే నెంబర్లు చూపి పర్మిషన్ల కోసం అప్లై చేసుకున్న వారి వ్యవహారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం ఇవన్నీ జరిగాయి. ఇంకొందరు పైసల కక్కుర్తితో రాజీ పడి పర్మిషన్లు ఇచ్చేశారు. అయితే ఇన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలను బుల్డోజర్ తో నేలమట్టం చేస్తున్న హైడ్రా.. ఇకపై అక్రమ పర్మిషన్లు ఇచ్చిన ఆఫీసర్లపైనా లెన్స్ పెట్టింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై హైడ్రా పోలీస్ స్టేషన్ చర్యలు తీసుకుంటుందంటున్నారు రంగనాథ్. ఇప్పటివరకు జరిగిన విచారణలో కొంతమంది అవినీతి అధికారులను హైడ్రా గుర్తించింది కూడా. అవినీతి అధికారులపై త్వరలోనే కేసు నమోదు చేసి విచారణ చేస్తామనీ అంటున్నారు. సో పర్మిషన్లు ఇచ్చేశాం.. మాకేం సంబంధం లేదు అనే వారికి చుక్కలు చూపించబోతున్నారు. చెప్పాలంటే భవిష్యత్ లో ఇలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా శాశ్వత పరిష్కారం చూపబోతున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్స్ చేసి అమ్మిన వారిపైనా చర్యలకు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో బయట ఉన్న చెరువులను కాపాడడమే లక్ష్యంగా హైడ్రా స్పీడ్ పెంచుతోంది. ప్రస్తుతం కొందరి విద్యాసంస్థలు చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న విషయం హైడ్రా దృష్టికి వచ్చింది. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన విద్యాసంస్థల వ్యవహారంపై హైడ్రాకు ఇప్పటికే కంప్లైంట్స్ వచ్చాయి. ఇలా చెరువుల పరిధిలో పదుల సంఖ్యలో కాలేజీలు ఉన్నాయి. అయితే ఇక్కడ విద్యాసంస్థ ఎవరిదన్నది కాదు.. విద్యార్థుల భవిష్యత్ కూడా ఆలోచించి నిర్ణయం తీసుకునేందుకు హైడ్రా నిర్ణయం తీసుకోబోతోంది. ఎఫ్టీఎల్ పరిధిలోని ఫాతిమా, మల్లారెడ్డి వంటి కాలేజీలకు సమయం ఇస్తామని రంగనాథ్ అంటున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలోపు సీన్ మారిపోవాలంటున్నారు. అంతేకాదు పార్టీలకు అతీతంగా తమ చర్యలు ఉంటాయని, ధర్మ సత్రమైనా ఎఫ్‌టీఎల్‌లో ఉంటే కూల్చేస్తామంటున్నారు. హైడ్రా నోటీసులు ఇవ్వదు, కూల్చడమే అన్న పాయింట్ చుట్టూ కథ నడుస్తోంది.ఇకపై చెరువుల పరిధిలో అక్రమ పర్మిషన్లు ఇవ్వాలన్నా భయపడేలా హైడ్రా చర్యలు ఉండబోతున్నాయి. అలాంటి వాటి జోలికి వెళ్లకుండా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నారు. అవసరమైతే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫోటోలు, వీడియోలు తీశాకే, సర్వే నెంబర్ నిర్ధారించుకున్న తర్వాతే నిర్మాణాలు అనుమతులు ఇచ్చేలా వ్యవస్థ మార్చబోతున్నారు. తప్పుడు సర్వేనెంబర్లు ఇచ్చినా, వాటిని క్రాస్ చెక్ చేసుకోకుండా అనుమతులు ఇచ్చే వారిపైనా ఇకపై కేసులు, కఠిన చర్యలు ఉండబోతున్నాయి. పర్యావరణ హితమే లక్ష్యంగా హైడ్రా యాక్షన్ ప్లాన్ మరింతగా పెరిగే అవకాశం ఉంది.

## సమగ్ర శిక్ష ఉద్యోగల ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం లో సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ ల పరిష్కారం కోరుతూ పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన ఉద్యోగులు కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ నుండి పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టారు. ప్రభుత్వం హామి మేరకు పర్మినెంట్ చేయాలంటూ నినాదాలు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ 15 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు తెలంగాణా రాష్ట్రం లో న్యాయం జరుగుతుందని వేచి చూసినా ఫలితం లేకుండా పోయిందివాన్నారు. ప్రస్తుత ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి హామి మేరకు తక్షణమే పర్మినెంట్ చేయాలని కోరారు. కనీస వేతనాలు సైతం అమలు కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ చేయాలని డిమాండ్ తో పాటు ఇతర ప్రధాన డిమాండ్ ల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమం అనంతరం నిరవధిక సమ్మెకు సైతం సిద్ధం అవుతామని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ

### సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రావు

కమాన్ పూర్: అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడం జరుగుతుందని సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు.బుధవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో పంట రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సభ వేశాధికారి గిరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రుణమాఫీ కాని వారు మళ్లీ చేసుకోవాలని అర్హులైన వారందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని చేరుకున్నారు. అలాగే రుణమాఫీ కాని వారు ఆధార్ కార్డు మరియు రైతు యొక్క నిర్ధారణ పత్రం తీసుకువచ్చి వ్యవసాయ అధికారికి ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 29న నాగారం గ్రామపంచాయతీ 30న కమాన్ పూర్ 31న పే రా పల్లి సెప్టెంబర్ 2న సిద్ధి పల్ల 3 న గొల్లపల్లి నాలుగో తేదీన జూలపల్ల5 తేదీన పెంచికలపేట్ 6తేదీన రొంపి కుంట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

### ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్.భోగ శ్రావణి

జగిత్యాల: బీజేపీ సభ్యత్వ నమోదు ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డాక్టర్.భోగ శ్రావణి పిలుపు నిచ్చారు.గురువారం భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ, జగిత్యాల రూరల్, అర్బన్ మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో నిర్వహించారు..ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భోగ శ్రావణి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశించారు.. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ బీజేపీ కార్యకర్త ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు..ప్రతి ఆరు సంవత్సరలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కుగా భావించాలని తెలిపారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కావున ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రారంభమవుతుంది, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారి సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటారన్నారు.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రతి పోలింగ్ బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్లు, సీట్లు దానికి నిదర్శమని గుర్తు చేశారు. 11 కోట్ల పైచిలుకు సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఉన్నదని, గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు రంగుగోపాల్, రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,జిల్లా కార్యదర్శి పెద్ద గంగన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ ఇంచార్జ మ్యాదరి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టినేని రమేష్, కౌడు వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి కుర్మా రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త సారధులు ఎవరు...?

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల నియామకంలో ఆయా పార్టీ అధిష్టానాలు దోబూచులాడుతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం తర్వతే కలమదళం సారథిపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తుండగా.. బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్టెప్స్ పరిశీలించి? ఆ పార్టీల యాక్టవిటీస్‌పై ఓ అంచనాకు వచ్చాకే పీసీసీ బాస్ ఎవరన్నది తేల్చాలని కాంగ్రెస్ తాజాగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఏఐసీసీ పెద్దలు భేటీ అయిత తర్వాత ఒకటి రెండు రోజుల్లో పీసీసీ చీఫ్‌పై తేల్చేస్తామని చెప్పినా? మరో ఏడాదిపాటు సీఎం రేవంత్‌రెడ్డినే పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించి.. ఆ తర్వాత కొత్త వారిని నియమిస్తే ఎలా ఉంటుందనే ప్రతిపాదన పరిశీలిస్తున్నట్లు తాజాగా టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పదవీ కాలం నెల రోజుల క్రితమే పూర్తయింది. ఆయన స్థానంలో కొత్తవారిని నియమించాలని ఏఐసీసీ పలువురి పేర్లను పరిశీలిస్తోంది. ఐతే మంత్రివర్గం విస్తరణ, పీసీసీ నూతన కార్యవర్గం ఎంపిక ఒకదానికొకటి లింక్ ఉండటంతో ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిని నియమించిన తర్వాతే బీజేపీ సారథిని ఎంపిక చేయాలనే ఆలోచనతో కమలనాథులు ఉన్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ హైకమాండ్ మరికొన్నాళ్లు వేచిచూస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఏడాదైనా రేవంత్‌రెడ్డిని కొనసాగిస్తే? అప్పటికి అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్లు సమయం ఉంటుందని? కొత్త సారథికి ఎన్నికల బాధ్యతలు అప్పగిస్తే యాక్టివ్‌గా పనిచేస్తారని భావిస్తోందట ఏఐసీసీ? దీంతోనే పీసీసీ చీఫ్ నియామకాన్ని వాయిదా వేయాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి కాంగ్రెస్‌తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని నియమించాల్సివుంది. రెండు పార్టీల్లోనూ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలు ఒకరు సీఎంగా మరొకరు కేంద్ర మంత్రిగా అధికార విధుల్లో బిజీగా ఉంటున్నారు. దీంతో పార్టీ కార్యక్రమాలు వెనకబడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వారి వారి పార్టీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. కానీ, రెండు పార్టీల అధిష్టాన వర్గాలు మాత్రం ఇద్దరికి విముక్తి కల్పించడం లేదు.పీసీసీ కొత్త సారథులుగా బీసీ వర్గం నుంచి మహేశ్‌కుమార్ గౌడ్, మధు యాష్కీ పేర్లు పరిశీలనలో ఉండగా, ఎస్టీ కోటాలో బలరాం నాయక్, ఎస్సీ కోటాలో సంపత్‌కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి.

ఇక రాష్ట్రంలో కీలక సామాజిక వర్గాలైన రెడ్డి, వెలమ కులాలకు చెందిన నేతలు కూడా పీసీసీ చీఫ్ పీఠాన్ని ఆశిస్తున్నా సామాజిక సమీకరణల రీత్యా వారికి చాన్స్ లేదంటున్నారు. ఇదే సమయంలో బీజేపీ కూడా కాంగ్రెస్ ఎంపిక తర్వాతే తాను నిర్ణయం తీసుకోవాలని భావిస్తోందంటున్నారు. ఐతే బీజేపీలో బీసీలకు తప్ప వేరొకరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో కాంగ్రెస్ నిర్ణయం కోసం వేచి చూడకుండా కొత్త అధ్యక్షుడిపై ప్రకటన చేయాలని బీజేపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారుమొత్తానికి రెండు జాతీయ పార్టీలు కొత్త అధ్యక్షుడిని నియమించే విషయంలో ఒకరి నిర్ణయం కోసం ఒకరు వేచిచూడటమే తెలంగాణలో పొలిటికల్‌గా హాట్‌టాపిక్ అవుతోంది. ఒక పార్టీ రాష్ట్రంలో.. మరోపార్టీ కేంద్రంలో అధికారంలో ఉండగా, రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరిని నియమించాలనే అంశం ఇరుపార్టీలకు సవాల్‌గా మారిందంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌లో పీసీసీ, మంత్రి పదవుల మధ్య లింక్‌తో ఎటూ తేల్చుకోలేకపోతుండగా, బీజేపీ మాత్రం సమర్థులైన నేతల కోసం అన్వేషిస్తుండటం వల్లే జాప్యం జరుగుతోందంటున్నారు. అందుకే కాంగ్రెస్ సారథి నియామకంపై లింక్ పెడితే కొన్నాళ్లు సమయం లభిస్తుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నారంటున్నారు. ఇలా రెండు పార్టీలు తెలంగాణ సారథులపై తేల్చుకోలేకే వాయిదాలపై వాయిదాలు వేస్తున్నట్లు చెబుతున్నారు.

# పాపులారిటీ కోసమే కంగనా ప్రయత్నం

హైదరాబాద్: బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె పాపులారిటీ కోసమే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు అనంతరం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'ఓ మహిళా సీఆర్పీఎఫ్ అధికారి చెంపదెబ్బ కొట్టినా కంగనా తీరు మారడం లేదు. రాహుల్ గాంధీపై ఆమె అసత్య ఆరోపణలు చేస్తున్నారు. రాహుల్ చెత్తగా మాట్లాడుతున్నారని కంగనా వ్యాఖ్యానించడం మమ్మల్ని బాధించింది. ఏదైనా ఉంటే పార్లమెంట్‌లో మాట్లాడాలి. ఆమె ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు. రాహుల్ గాంధీకి కంగనా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.' అని వీహెచ్ డిమాండ్ చేశారు.కంగనా రనౌత్ లాంటి వారిని బీజేపీ ప్రోత్సహిస్తే ప్రజలు తిరగబడతారని వీహెచ్ అన్నారు. ఆమెను నియంత్రించాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా మీద ఉందని పేర్కొన్నారు. కంగనా రాహుల్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని.. ఆమెపై కేసులు నమోదు చేయాలని డీజీపీ, కమిషనర్లకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. సినిమా జీవితంలో ఎలా ఉన్నా ఆమెకు రాజకీయాలు ఒంటపట్టలేదని ఎద్దేవా చేశారు. కంగనా రైతుల వ్యతిరేకి అని మండిపడ్డారు.అటు, హైదరాబాద్‌లో అక్రమ కూల్చివేతలపైనా స్పందించిన వీహెచ్.. హైడ్రా అధికారి రంగనాథ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన మంచిపని చేస్తున్నారని.. ఆయన్ను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ పేదల ఇల్లు కూల్చితే వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలన్నారు. కొందరు శ్మశానవాటికలు కూడా ఆక్రమించి ఇళ్లు కడుతున్నారని వాటిని నిలువరించాలని సూచించారు

# కాంగ్రెస్, లెఫ్ట్. దూరం... దూరం

హైదరాబాద్: తెలంగాణలో లెఫ్ట్ పార్టీలు,కాంగ్రెస్ మధ్య ఏదో జరుగుతోందన్న చర్చ ఇప్పుడు కీలకంగా మారంది. అధికారంలోకి వచ్చిన కొత్తలో.. అంతా సవ్యంగానే నడించింది కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మధ్య. అసెంబ్లీలో సీపీఐ సభ్యుడు కూనంనేని కూడా అధికారపక్షంతోనే ఆశీనులవుతూ.. అంశాలవారీగా ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ వస్తున్నారు. ఇటీవల రాఘవులు, జూలకంటి రంగారెడ్డి సహా పలువురు నేతలు సైతం సీఎం రేవంత్‌తో ములాఖత్ కావడంతో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలు ఇచ్చారు. అయితే కొన్నాళ్లుగా లెఫ్ట్‌పార్టీలకు, కాంగ్రెస్‌కు మధ్య .. వ్యవహారం చెడినట్టుగా అనిపిస్తోంది. ఎర్ర పార్టీల తీరు, ఆ నేతల వ్యాఖ్యలు చూస్తుంటే? అది నిజమే కావొచ్చన్న చర్చ పొలిటికల్‌గా రచ్చరేపుతోంది.రుణమాఫీ సహా హామీల అమలు వరకు?. హైడ్రా హడావుడి నుంచి కవిత్ బెయిల్ దాకా? ఇలా అంశమేదైనా, కాంగ్రెస్‌నేతలకు పూర్తి భిన్నమైన స్వరంతో ఎర్రనేతలు వ్యాఖ్యలు చేస్తుండటం ఆసక్తిరేపుతోంది. నిన్నమొన్నటి దాకా.. ప్రభుత్వం బాగానే పనిచేస్తుందంటూ కితాబు ఇచ్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.. తాజాగా కొన్నాళ్ల నుంచి చేస్తున్న వ్యాఖ్యలు.. ఎక్కడో తేడా కొడుతోందన్నట్టుగా అనిపిస్తున్నాయి. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వపెద్దలు చెబుతున్న వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. మిత్రపక్షంగా వాటిని సమర్థించాల్సిన సీపీఐ.. మరోవిధంగా స్పందిస్తుండటం రాజకీయంగా ఏదో శకునాన్ని సూచిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రుణమాఫీ జరిగిపోయిందనీ రైతులకు ఇప్పటివరకు ఈస్థాయిలో మేలు చేసింది తమ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారు.రుణమాఫీ అంశంలో.. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ యుద్ధం చేయడం కామన్. కానీ, మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కూడా అదే తరహా వ్యాఖ్యలు చేస్తుండటం ఆసక్తి రేపుతోంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ పూర్తిచేసి తీరాల్సిందేనంటున్న ఎమ్మెల్యే కూనంనేని రైతులకు కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదంటున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళ్లకపోతే? ప్రభుత్వానికే నష్టమంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే రుణమాఫీ విషయంలో ఇటీవల ఖమ్మంలో మంత్రి తుమ్మలను సీపీఐ శ్రేణులు అడ్డుకోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. మంత్రి తుమ్మల సర్దిచెప్పుకోవాల్సి వచ్చిందంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అయితే, ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్న పార్టీ ఇలా సడెన్‌గా ప్లేటు ఫిరాయించడం.. కాంగ్రెస్ శ్రేణులను సైతం విస్మయపరుస్తోంది. ఎందు కంటే, ఒక్క రుణమాఫీ విషయంలోనే కాదు.. హామీల అమలుపైనా ఎర్రన్నలు ఇలాంటి కామెంట్సే చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వంలో కాదు.. ప్రజల పక్షాన ఉంటామంటూ ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యే కూనంనేని.. ఫ్యూచర్‌పై ఒక క్లూ వదిలారు. తాజాగా, బీఆర్ఎస్ఎమ్మెల్సీ కవిత బెయిల్ అంశంలోనూ హస్తం నేతలపై పరోక్షంగా కూనంనేని ఘాటుగా వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా విషయంలోనూ సీపీఐ.. స్పష్టత కోరుతోంది. పేదలు, మధ్య తరగతి ప్రజల జోలికి వెళ్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరిస్తోంది. అలా కూల్చాల్సి వస్తే.. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మొత్తానికి, సిట్యుయేషన్ చూస్తుంటే హస్తంతో ఎర్రన్నల బంధానికి బీటలుపడుతున్నట్టుందనే చర్చ.. రాజకీయవర్గాల్లో మొదలైంది. చెడిందా? లేక చెడబోతోందా? అనే డిస్కషన్ ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ కారిడార్‌లో జోరుగా జరుగుతోంది. అది నిజమో కాదో తెలియాలంటే.. ఇంకొన్నాళ్లు ఆగాలేమో..!

# ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధే

హైదరాబాద్: హైదరాబాద్‌లో జరుగుతున్న హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కీలక సమావేశం నిర్వహించారు. అక్రమంగా నిర్మించిన నిర్మాణాల కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. నిబంధనల ప్రకారమే కూల్చివేతల విషయంలో ముందుకు వెళ్లాలని హైడ్రాకు ఇటీవల హైకోర్టు సూచించింది.

ఈ క్రమంలో వివిధ అంశాలపై చర్చించేందుకు హైడ్రా, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ, నీటిపారుదల అధికారులతో సీఎస్ శాంతి కుమారి భేటీ అయ్యారు. లీగల్‌గా ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. ఈ హైడ్రా సమావేశానికి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు సీఎస్ విధివిధానాలను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. హైకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని అప్పగిస్తామని సీఎస్ తెలిపారు. ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), నాలా ఎంక్రోచ్‌మెంట్ (నాలాల ఆక్రమణ), ప్రభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణలను కూడా హైడ్రా పరిధిలోకి తెస్తామని సీఎస్ తెలిపారు. వీటితో పాటుగా గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుంచి హైడ్రా పరిధిలోకి తెస్తున్నామని వెల్లడించారు. హైడ్రా విధులను సక్రమంగా నిర్వర్తించేందుకు గానూ వారికి కావాల్సిన అదనపు అధికారులను, ఇతర సిబ్బంది నియామకాన్ని త్వరలోనే చేపడతామని సీఎస్ తెలిపారు. ప్రస్తుతం హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటు అయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన మ్యాన్ పవర్ ను కొనసాగిస్తామని తెలిపారు. పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుంచి అధికారులు, సిబ్బందిని త్వరగా కేటాయిస్తామని సీఎస్ తెలిపారు.

# ఇండియా చేతిలో మరో బ్రహ్మాస్త్రం

బెంగళూరు: ప్రపంచంలో భారత్ ప్రభావవంతమైన శక్తిగా ఎదుగుతోంది. అంతర్జాతీయ వేదికలపై భారత్ అభిప్రాయానికి వేయిటేజీ కూడా పెరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. అగ్ర దేశాలు కూడా భారత్ అంటే ఆచి తూచి అడుగేస్తున్నాయి. చివరికి, సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధాన్ని సైతం భారత్ ఆపగలదనే అభిప్రాయానికి వచ్చేశాయి అన్ని దేశాలు. ఇలాంటి వాతావరణం మధ్య భారత్ తన సొంత రక్షణ వ్యవహారాలపై కూడా సీరియస్‌గానే ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని సూచిస్తున్నప్పటికీ.. పక్కలో బల్లెం లాంటి పాకిస్తాన్, చైనాలను తేలికగా తీసుకోలేని పరిస్థితి ఉంది. కాబట్టి, సరిహద్దుల్లో చొరబాట్లను, శత్రువులను అడ్డుకోడానికే కాక.. వివిధ ఆపరేషన్లలో దేశ విద్రోహులను కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. దీని కోసం భారత్ సైన్యానికి మరింత ఆయుధ సహకారం అవసరం ఉంది. ఇప్పటికే, భారత్ స్వయంగా తయారు చేస్తున్న రైఫిళ్లు ఉండగా.. అంతకుమించిన అవసరం ఉండగా.. తాజాగా అమెరికా నుండి 73 వేళ సిగ్ సాయర్ 716 రైఫిళ్లను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది.ఫిబ్రవరి 2019లో రూ.700 కోట్ల ఒప్పందం కింద సేకరించిన 72 వేల 400 ఎస్ఐజీ-716 అస్సాల్ట్ రైఫిల్స్‌లో 66 వేల 400 తుపాకులను భారత్ సైన్యం ఇప్పటికే అందుకుంది. అయితే, అమెరికాకు చెందిన సిగ్ సాయర్ కంపెనీ నుండి మరో 73 వేల ఎస్ఐజీ 716 రైఫిల్స్ కోసం రెన్యువల్ ఆర్డర్‌పై భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల సంతకం చేసింది. ఈ కొత్త కొనుగోలుకు సంబంధించిన డెలివరీలు 2025 చివరి నాటికి పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే, ఈ ఒప్పందం 2024 జూన్‌లోనే ఖాయమయ్యింది. కాగా, కాంట్రాక్ట్ ముగిసిన 18 నెలలలోపు డెలివరీ చేయాల్సి ఉంది. భారత సైన్యాన్ని ఆధునీకరించే ప్రయత్నంలో మరిన్ని కొనుగోళ్లకు భారత్ ఆసక్తి చూపిస్తున్న తరుణంలో ఈ డీల్ చాలా ప్రత్యేకంగా నిలుస్తోంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖలో ఆధునీకరణ లక్ష్యాల వల్ల ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద సైన్యంగా ఉన్న భారత్‌కు వీటిని విక్రయించడం గర్వంగా ఉందని సిగ్ సాయర్ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ రాన్ కోహెన్ వెల్లడించారు. 716 మోడల్ రైఫిల్స్, ఇప్పటికే పలు సంఘర్షణ ప్రాంతాల్లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయి. పాకిస్తాన్‌తో ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ నుండి చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖ వరకు.. అలాగే, జమ్మూ కశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో కూడా ఇవి కీలకంగా పనిచేశాయి.

ఇక, తాజాగా ఆర్డర్ చేస్తున్న 73 వేల అదనపు రైఫిళ్లతో భారత సైన్యంలోని మొత్తం సిగ్ సాయర్ రైఫిల్స్ సంఖ్య సుమారు లక్షా 45 వేల 400కి చేరుకుంటుంది. ఇది భారతదేశ ఫ్రంట్‌లైన్ సైనికుల ఫైర్‌పవర్‌ను గణనీయంగా పెంచుతుంది. అయితే, మరిన్ని సిగ్ సాయర్ రైఫిల్‌లను కొనుగోలు చేయాలనే నిర్ణయం కేవలం సంఖ్యకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది ఎస్ఐజీ 716 ఆయుధం పనితీరు, విశ్వసనీయతకు కూడా సంబంధించినదని భారత రక్షణ దళాలు చెబుతున్నాయి.ఇక, ప్రస్తుతం వాడుకలో ఉన్న స్వదేశీ తుపాకి ఇన్సాస్ రైఫిల్స్‌ను మరో ఆధునిక రైఫిల్‌తో భర్తీ చేయాలని సైన్యం చాలా కాలంగా అనుకుంటోంది. ఇందులో భాగంగానే, ఇటీవల 66 వేల 400 ఎస్ఐజీ 716 రైఫిళ్లను సైన్యం అందుకుంది. ప్రస్తుతం, వీటిని తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలలో పాల్గొన్న ఫ్రంట్‌లైన్ దళాలకు అందించారు. అలాగే, రష్యన్ ఏకే -203 రైఫిల్స్‌కు సంబంధించి బుల్ లైసెన్స్ తయారీకి అవసరమైన భారీ అవసరం ఉన్న తరుణంలో.. ఏకే-203 ఒప్పందంలో ఎక్కువ జాప్యం జరుగుతున్నందు వల్ల, సైన్యం ఎస్ఐజీ-716 రైఫిళ్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంది. ఎస్ఐజీ 716 రైఫిల్స్ కొంత మేరకు ఉండటం సైన్యానికి బలం చేకూరస్తుందనే ఆలోచనలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది.సిగ్ 716 రైఫిల్స్ ప్రపంచవ్యాప్తంగా అనేక ఇతర సైనిక దళాలు కూడా ఉపయోగిస్తున్నాయి. యూఎస్ మిలిటరీ, స్పెషల్ ఆపరేషన్స్ ఫోర్సెస్‌తో సహా చాలా దేశాలు వాడుతున్న ఈ సిగ్ సాయర్ రైఫిల్ వాటి ఖచ్చితత్వం, నాణ్యత, విశ్వసనీయతను తెలియజేస్తున్నాయి. పోర్చుగల్, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాల్లోని భద్రతా దళాలు కూడా సిగ్ సాయర్ రైఫిల్స్‌ను ఇష్టపడుతున్నాయి. ఇలాంటి రైఫిల్ కంపెనీతో భారత్ చేసుకున్న ఈ భాగస్వామ్యం.. సిగ్ సాయర్ బ్రాండ్‌పై ప్రపంచ నమ్మకాన్ని నొక్కి చెప్పడంతో పాటు భారత సైన్యం అంతర్జాతీయ సైనిక ప్రమాణాలను కలిగిఉండటాన్ని హైలైట్ చేస్తుంది. ఇక, భారత్ అమెరికాతో తన రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం కొనసాగిస్తున్న తరుణంలో.. ఈ అదనపు రైఫిల్స్ కొనుగోలు కేవలం వ్యూహాత్మక నిర్ణయంగా మాత్రమే కాకుండా.. ప్రపంచ వేదికపై భారత్ కీలక ప్లేయర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసే వ్యూహాత్మక చర్యగా తెలుస్తోంది.ఇటీవల అమెరికా పర్యటన నుండి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తిరిగి వచ్చిన తర్వాత ప్రకటించిన ఈ కొనుగోలు అంశం కీలకమైన సమయంలో జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్‌లో అమెరికాను సందర్శించనున్న తరుణంలో.. ఎస్ఐజీ-716 రైఫిల్స్ కొనుగోలు నిర్ణయం భారత్, అమెరికా మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయని రుజువు చేస్తోంది. ఇరు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం.. భవిష్యత్ సహకారాలకు మార్గం సుగమం చేస్తుంది. అలాగే, భారత్ చుట్టూ పెరుగుతున్న భద్రతా సవాళ్ల నేపథ్యంలో భారతదేశం సైనిక పరంగా పూర్తిగా సంసిద్ధతతో ఉండటాన్ని సూచిస్తోంది. అయితే, అమెరికా నుండి కొంటున్న ఎస్ఐజీ -716 రైఫిల్స్? గతంలో రష్యా నుండి కొనుగోలు చేసిన ఏకే-203తో సరితూగుతాయా అన్నది మాత్రమే ఇప్పుడు కొంత చర్చకు దారితీసింది.

# మెట్రో పార్కింగ్ ఫీజులపై ఏఐవైఎఫ్ నిరసన

హైదరాబాద్: మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్ళను మెట్రో సంస్థ, ఎల్ అండ్ టి సంస్థలు శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని డైమండ్ చేస్తూ ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ఏఐవైఎఫ్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నాగోల్ మెట్రో స్టేషన్ పార్కింగ్ వద్ద ప్రయాణికులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రో సంస్థదే అన్నారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే మెట్రో ట్రైన్ కి వందల రూపాయలు చార్జీలు చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, ప్రయాణికులకు అధిక భారం పడుతుందన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్ లు తదితరులు పాల్గొన్నారు...

# డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అయేషా ఉస్మాన్ సస్పెండ్**

పెద్దపల్లి: డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామ ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచివిధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించు కోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్‌గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపు తున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయం లో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# మార్పు మంత్రం... సెకండ్ కేడర్

## గులాబీ వ్యూహం

వరంగల్: ఒకపక్క ఎమ్మెల్యేల వలసలు.. ఇంకోవైపు నుంచి తరముకొస్తున్న స్థానిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో కూరుకుపోయిన కార్యకర్తలు ఆపరేషన్ ఆకర్ష్‌తో తొడగొడుతున్న కాంగ్రెస్‌ను నిలువరించాల్సిన అవసరం . అధికార పార్టీ తప్పులను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన కర్తవ్యం టోటల్‌గా పార్టీని పునర్నిర్మించాల్సిన పరిస్థితులు బీఆర్‌ఎస్‌లో కదలిక తెచ్చినట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత 8 నెలలుగా పార్టీ వ్యవహారాలను పెద్దగా పట్టించుకోని అధినేత కేసీఆర్ ఒక్కసారిగా మార్పు మంత్రం జపిస్తున్నారు. తనను కలిసిన నేతలకు కర్తవ్య బోధ చేస్తూనే మరోవైపు నుంచి పార్టీలో అంతర్గత మార్పులు మొదలు పెట్టారు. పార్టీని అన్ని రకాలుగా విస్తరించడంతోపాటు ప్రజల ఆకాంక్ష లకు తగ్గట్టుగా నడుచుకోవాలని నిర్ణయించి పార్టీ నేతలకు ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యత అప్పగిస్తున్నారట.పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రక్షాళన మొదలుపెట్టి తన సమకాలీకుడు, రాష్ట్ర రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన రావుల చంద్రశేఖర్‌రెడ్డికి కార్యాలయ కార్యదర్శిగా కీలక బాధ్యతలు అప్పగించినట్లు చెబుతున్నారు. ఇక పార్టీలో నెంబర్ 2 లీడర్లు హరీశ్‌రావుకు ఉత్తర తెలంగాణ వ్యవహారాలను, కేటీఆర్‌కు సెంట్రల్ తెలంగాణ పార్టీ ఎఫైర్స్‌కు బాధ్యులుగా చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. మరో సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దక్షిణ తెలంగాణ బాధ్యతలు అప్పగించి.. మూడు ప్రాంతాలకు ముగ్గురు ఇన్‌చార్జులను నియమించాలని ప్లాన్ చేస్తున్నారు కేసీఆర్. దీనివల్ల ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సమాచారం పార్టీ హైకమాండ్‌కు తెలియడంతోపాటు క్యాడర్ టు లీడర్ రిలేషన్ డెవలప్ చేయాలని వ్యూహం రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఉద్యమ పార్టీగా వ్యవహరించిన బీఆర్‌ఎస్ పదేళ్ల అధికారంలో ఉండగా పార్టీలో వ్యవస్థాగత నిర్మాణంపై పెద్దగా ఫోకస్ చేయలేదనే అభిప్రాయం ఉంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత జిల్లాల్లో ఓటమికి ఎవరిని బాధ్యులను చేయాలో ఎవరిని నిందించాలో తెలియని అయోమయ పరిస్థితి ఎదుర్కొంది. పార్టీలో లోటుపాట్లను తెలుసుకునే యంత్రాంగం లేకపోవడం, ఎక్కువగా పోలీస్ ఇంటిలిజెన్స్‌పై ఆధారప డటం వల్ల . పార్టీలో ఏం జరుగుతుందనే సమాచారం కచ్చితంగా తెలియలేదని అంటున్నారు. ఇదే ఓటమికి ప్రధాన కారణంగా గుర్తించారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోలీస్ ఇంటెలిజన్స్‌ను నమ్మాల్సి రావడం.. కార్యకర్తలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకోలేక పోవడం వల్లే వ్యతిరేకత ఎదుర్కొన్న వారికి మళ్లీ టికెట్లు ఇవ్వాల్సి వచ్చిందంటున్నారు. దీని వల్ల ఎంత నష్టం జరిగిందో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న కేసీఆర్.. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం, ఉన్నా వాటిని పెద్దగా పట్టించుకోకపోవడం వల్ల ఎన్నికల్లో దెబ్బతిన్నామని ఈ తప్పు మళ్లీ రిపీట్ కాకుండా ఉండాలంటే పార్టీ పునర్నిర్మాణమే ఏకైక మార్గంగా భావిస్తున్న కేసీఆర్ ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పనితీరుపై అధ్యయనానికి ఓ కమిటీని నియమించినట్లు చెబుతున్నారు.పార్టీలో నిర్మాణ లోపాలను అధిగమించాలని భావించిన కేసీఆర్ దేశంలో బలమైన ప్రాంతీయ పార్టీలుగా గుర్తింపు తెచ్చుకున్న డీఎంకే, ఏఐఏడీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, బీజేడీ పార్టీల పనితీరు, వ్యవస్థాగత నిర్మాణాలను అధ్యయనం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధుల బృందాన్ని ఇటీవల చెన్నై పంపినట్లు సమాచారం. ఇదే క్రమంలో వచ్చే నెలలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు చెబుతున్నారు.పార్టీ అధికారంలో ఉన్నా . ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలను చెక్కుచెదరకుండా చూసుకోవడమే ఈ అధ్యయనం తాలుకా మొయిన్ కాన్సెప్ట్ అంటున్నారు. దాదాపు 60 లక్షల కార్యకర్తల సభ్యత్వం గులాబీ పార్టీ బలం. వీరందరికీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇవ్వడం ద్వారా సుశిక్షితులైన సైనికులుగా తీర్చిదిద్ది ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భావిస్తున్నారు కేసీఆర్.అధినాయకత్వంపై కార్యకర్తల్లో నమ్మకం ఉన్నా, ద్వితీయ శ్రేణి నాయకత్వంలో నిలకడలేని విషయాన్ని గమనించిన గులాబీ బాస్ కేసీఆర్ . అలాంటి వారే పార్టీ వదిలివెళ్లిపోతున్నట్లు గుర్తించారు. ఈ కారణంగానే ఇకపై సెకండ్ క్యాడర్‌ను సొంతంగా తయారు చేసుకోవాలని నిర్ణయించారు. ఉద్యమ సమయంలో చురుగ్గా వ్యవహరించిన విద్యార్థి నాయకులను ఎమ్మెల్యేలుగా చేస్తే ఇప్పుడు వారంతా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని.. ఈ క్రమంలోనే ఇకపై పార్టీ కార్యకర్తల్లో చురుగ్గా ఉన్నవారిని గుర్తించి ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకే రాష్ట్రంలో ఒక్కో ప్రాంతానికి ఒక్కో ఇన్‌చార్జిని నియమించి చురుకైన వారిని గుర్తించడం, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతంపై దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు.

# ఆగివున్న లారీని ఢీకొన్నకారు

మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటికొండ స్టేజ్ సమీపంలో 44 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ఆగివున్న లారీ కిందకు దూసుకెళ్లింది. ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతిచెందారు.కారు కర్నూల్ వైపు నుండి హైదరాబాద్ కు వెళుతుంది. బైకును తప్పించబోయి ఆగి ఉన్న లారీ కిందకు దూసుకెళ్లడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జయింది. కారులో ఇరుక్కున్న వారిని క్రేన్ సహాయంతో బయటకు తీసారు. అతువేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.

# జహీరాబాద్ కు మహర్దశ

మెదక్: తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం మరో మెగా ప్రాజెక్టును రాష్ట్రానికి కేటాయించింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్థిక వ్యవహారాల కేంద్ర కేబినెట్ భేటీ జరిగింది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా.. రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీలను ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా.. రూ.2,361 కోట్లతో ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తెలంగాణలోని జహీరాబాద్‌లో ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం స్పష్టంచేసింది. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుంది.హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, జరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరగనుంది. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించనుంది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభం అవుతాయి.ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ.. పూణే-మచిలీపట్నం జాతీయ రహదారికి 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి , జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారిసమీపంలోనే ఉన్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది.ఈ ప్రాంతం.. జహీరాబాద్ రైల్వేస్టేషన్ కు 19 కిలోమీటర్లు, మెటల్‌కుంట రైల్వేస్టేషన్ కు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి నుంచి హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 125 కిలోమీటర్ల దూరంలో.. ముంబయిలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ 600 కిలోమీటర్ల దూరంలో, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం పోర్టు 620 కిలోమీటర్ల దూరంలో ఉంది. కీలకమైన గ్యాస్ ట్యాప్ ఆఫ్ పాయింట్ (పెట్రోలియం ఉత్పత్తుల మైన్ పైప్‌లైన్) కూడా జహీరాబాద్-బీదర్ మధ్యలో.. ప్రతిపాదిత ప్రాజెక్టుకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది.జహీరాబాద్‌లో నిర్మించనున్న ఈ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ మొదటి దశకు అవసరమైన 3,245 ఎకరాల స్థలానికి సంబంధించి.. 3,100 (దాదాపు 80%) భూమి రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉంది. రాష్ట్రానికి సంబంధించి.. షేర్ హోల్డర్స్ అగ్రిమెంట్ , స్టేట్ సపోర్ట్ అగ్రిమెంట్ ఇప్పటికే పూర్తయ్యాయి.

ఈ ప్రాజెక్టు పూర్తయితే.. అటొమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు, రవాణా తదితర రంగాలకు ఊతం అందనుంది. దీంతోపాటుగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా.. లక్షా 74వేల మందికి ఉపాధి లభించడంతోపాటుగా.. దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతులన్నీ అటవీ పర్యావరణ శాఖ నుంచి అందాయి.దేశవ్యాప్తంగా 6 ప్రధాన పారిశ్రామిక కారిడార్ల పరిధిలోని.. 10 రాష్ట్రాల్లో (ఉత్తరాఖండ్, పంజాబ్, హరియాణా, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్ (ఓర్వకల్లు, కొప్పర్తి), తెలంగాణ (జహీరాబాద్), రాజస్థాన్) ఈ 12 ఇండస్ట్రియల్ సిటీలు రానున్నాయి.తెలంగాణలోని జహీరాబాద్‌కు ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ .. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 15 రోజుల బ్యాంకు సెలవులు

ముంబై: భారతదేశంలో ఏడాది పొడవునా బ్యాంకులకు పుష్కలంగా సెలవులు లభిస్తాయి. వచ్చే నెలలోనూ, వివిధ పండుగలు ట సందర్భాలు, రెండో శనివారం, నాలుగో శనివారం, ఆదివారాల కారణంగా బ్యాంక్‌లు మొత్తం 15 రోజులు పని చేయవు. వినాయక చవితి సెలవు సెప్టెంబర్ నెలలో ఉంది. వినాయక చవితి సెప్టెంబర్ 07వ తేదీన శనివారం నాడు వచ్చింది, ఆ వెంటనే ఆదివారం. కాబట్టి బ్యాంక్‌లు వరుసగా రెండు రోజులు పని చేయవు. అంతేకాదు, ఆ తర్వాతి వారంలో, సెప్టెంబర్ 14వ తేదీన రెండో శనివారం, 15న ఆదివారం, 16న ఈద్ ఉన్నాయి. అంటే.. మూడు రోజులు వరుస సెలవులు వచ్చాయి. బ్యాంక్‌లకు ఇది లాంగ్ వీకెండ్.

బ్యాంక్ సెలవుల కారణంగా లావాదేవీల విషయంలో ఖాతాదార్లు ఎలాంటి ఇబ్బంది పడకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుగానే బ్యాంక్ సెలవుల జాబితాను విడుదల చేస్తుంది. బ్యాంక్ సెలవులు అన్ని రాష్ట్రాలకు ఒకేలా ఉండవు, ప్రాంతాన్ని బట్టి మారతాయి.

సెప్టెంబర్ నెలలో మీకు బ్యాంక్‌లో ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, బ్యాంక్ హాలిడేస్‌ను బట్టి మీ పనిని ప్లాన్ చేసుకోండి. సెలవు సంగతి తెలీకుండా బ్యాంక్‌కు వెళితే మీ సమయం వృథా అవుతుంది.

సెప్టెంబర్ నెలలో బ్యాంక్ సెలవు రోజులు

01 సెప్టెంబర్ 2024, (ఆదివారం) ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు

05 సెప్టెంబర్ 2024, (గురువారం) ---- శ్రీమంత శంకర్‌దేవ్, హర్తాళికా తీజ్ ---- అస్సాం, ఛత్తీస్‌గఢ్, సిక్కిం

07 సెప్టెంబర్ 2024, (శనివారం) ---- వినాయక చవితి ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు

08 సెప్టెంబర్ 2024, (ఆదివారం) ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు

13 సెప్టెంబర్ 2024, (శుక్రవారం) ---- తేజ దశమి ---- రాజస్థాన్‌లో బ్యాంక్‌లకు హాలిడే

14 సెప్టెంబర్ 2024, (శనివారం) ---- రెండో శనివారం + ఓనం పండుగ

15 సెప్టెంబర్ 2024, (ఆదివారం) ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు

16 సెప్టెంబర్ 2024, (సోమవారం) ---- ఈద్ ఇ మిలాద్ ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు

17 సెప్టెంబర్ 2024, (మంగళవారం) ---- ఇంద్ర జాత్ర ---- సిక్కింలో బ్యాంక్‌లకు సెలవు ఇస్తారు

18 సెప్టెంబర్ 2024, (బుధవారం) ---- శ్రీ నారాయణ గురు సమాధి ---- కేరళలో బ్యాంక్‌లకు హాలిడే

21 సెప్టెంబర్ 2024, (శనివారం) ---- శ్రీ నారాయణ గురు సమాధి, ఈ రోజు కూడా కేరళలో బ్యాంక్‌లకు హాలిడే

22 సెప్టెంబర్ 2024, (ఆదివారం) ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు

23 సెప్టెంబర్ 2024, (సోమవారం) ---- అమరవీరుల దినోత్సవం ---- హరియాణాలో అధికారిక సెలవు

28 సెప్టెంబర్ 2024, (శనివారం) ---- నాలుగో శనివారం ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు

29 సెప్టెంబర్ 2024, (ఆదివారం) ---- దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు

బ్యాంక్‌లకు సెలవు వస్తే ఒకప్పుడు ఇబ్బంది ఉండేది, ఇప్పుడు కాదు. ప్రస్తుతం లేటెస్ట్ టెక్నాలజీ జనం చేతుల్లోకి వచ్చింది. కాబట్టి, సెలవు రోజుల్లోనూ బ్యాంక్ ట్రాన్సాక్షన్ల విషయంలో ప్రజలు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. మొబైల్ బ్యాంకింగ్, ఐఖఎ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సర్వీస్‌లు వారంలో ఏడు రోజులూ, రోజులో 24 గంటలూ పని చేస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలు సులభంగా మారాయి కాబట్టి బ్యాంక్ సెలవులు నగదు లావాదేవీలపై ప్రభావం చూపడం లేదు. ఒకవేళ, ఆన్‌లైన్ సేవల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే, మీ బ్యాంక్ ముందుగానే మీకు సమాచారం

# అక్రమార్కులను ఉపేక్షించం

కరీంనగర్: క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి తదిరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాలను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎఫ్ టి ఎల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ టి ఎల్ కింద చెరువులలో నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటాము. రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపడుతుంది. చెరువులను భూములను ఆక్రమ కట్టడాలు చేపడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించదన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.రాష్ట్రంలో గంజాయిని సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం గట్టి చర్యలు చేపడుతున్నామని గంజాయి నిర్మూలించేందుకు సరఫరా చేస్తున్నవారిపై కేసులు నమోదు చేసి రాష్ట్రంలో లేకుండా చేస్తామన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**